# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ శనివారం, 20 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 54 పేజీలు 08 వెల : 6/-


## ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం



- సీబీఐకి అప్పగించాలని ఆలోచన

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ వ్యవహారంపై సిట్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విచారణలో భాగంగా సిట్ అధికారులు కీలక ఆధారాలను సేకరించారు. ఆ క్రమంలో పలువురిని సైతం విచారించారు. అందులోభాగంగా ముఖ్యమైన ఆధారాలను సేకరించిన సంగతి తెలిసిందే. మరో వైపు రూ. లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారాన్ని సైతం ఇప్పటికే రేవంత్ సర్కార్ సీబీఐకి అప్పగించిన విషయం విదితమే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అయితే కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విపక్ష పార్టీల్లోని కీలక నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురు నేతల ఫోన్లు సైతం ట్యాపింగ్ గురైనట్లు గుర్తించారు. దీంతో ఈ వ్యవహారంపై రేవంత్ సర్కార్ సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అంతేకాకుండా.. పలువురు పోలీస్ ఉన్నతాధికారులు సైతం

వివరాలు 8లో..




# తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి

- పెట్టుబడులను సాదారంగా ఆహ్వానిస్తున్నాం
- భవిష్యత్తు తరాలకు అవకాశాలు సృష్టించండి
- హైదరాబాద్‌కు ఎక్కడలేని ఘన చరిత్ర
- 2027 నాటికి ఎలక్ట్రికల్ వాహనాలే ఎక్కువ

న్యూఢిల్లీ

దేశంలోనే ఎక్కడా లేని ఘన చరిత్ర హైదరాబాద్‌కు ఉన్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానం పలుకుతున్నామని పేర్కొన్నారు. పెట్టుబడిదారులకు మద్దతుగా నిలుస్తామని... తెలంగాణలో పెట్టే పెట్టుబడులకు భద్రత ఉంటుందని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం చేపడుతున్నామని వ్యాఖ్యానించారు. పరిపాలన చేసేందుకు రాజకీయ సంకల్పం ఎంతో అవసరమని చెప్పుకొచ్చారు. భవిష్యత్ తరాలకు అవకాశాలను సృష్టించాలనేది తమ ఆలోచన అని తెలిపారు. దేశంలో యంగెస్ట్ స్టేట్ (కొత్త రాష్ట్రం) తెలంగాణ అని ఉద్ఘాటించారు. కొత్త రాష్ట్రమైనా తెలంగాణ, హైదరాబాద్‌కు ఘనమైన చరిత్ర ఉందని నొక్కిచెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. ఢిల్లీలో పబ్లిక్ ఎఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా 12వ వార్షిక సదస్సు శుక్రవారం జరిగింది. ఈ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని వివరించారు. తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్‌గా విభజించామని వెల్లడించారు. కోర్ అర్బన్ ఏరియాలో కోటి మంది నివసిస్తున్నారని... ఇక్కడ కాలుష్యకారక పరిశ్రమలను నగరం వెలుపలికి తరలిస్తున్నామని తెలిపారు. సెమీ అర్బన్ ఏరియాను

వివరాలు 8లో..



## ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా



- అభివృద్ధే నా లక్ష్యం : కడియం శ్రీహరి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. అభివృద్ధి చేస్తానని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు తాను మాట ఇచ్చానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెల్లడించారు. తనను ప్రజలు నమ్మి ఎమ్మెల్యేగా గెలిపించారని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమితో ఈ నియోజకవర్గానికి అన్యాయం జరుగుతుందని తాను భావించానని తెలిపారు. ఈ నేపథ్య ంలో కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తేనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని అనుకున్నానని చెప్పారు. దాంతో ఏడాదిన్నరగా కాంగ్రెస్ పార్టీతో

వివరాలు 8లో..

## మద్రాస్ హైకోర్టుకు బాంబు బెదిరింపు

న్యూఢిల్లీ

పాఠశాలలకు, కళాశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, విమానాశ్రయాలకు, హైకోర్టులకు ఇలా వరుసగా బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా మద్రాస్ హైకోర్టుకు శుక్రవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. మద్రాస్ హైకోర్టు అధికారిక ఈమెయిల్ ఐడీకి ఈ బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన కోర్టు సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో ఘటనాస్థలికి చేరుకొని తనిఖీలు చేపట్టారు. కోర్టు ప్రాంగణంలోని లాయర్లను బయటకు పంపి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో ఎలాంటి పేలు డు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, ఇవాళ ఉదయం బాంబే హైకోర్టుకు కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చిన విషయం తెలిసిందే. కోర్టును బాంబులతో పేల్చేస్తామని శుక్రవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తి మెయిల్ చేశాడు. దాంతో అధికారులు అప్రమత్తమయ్యారు. అదనంగా పోలీస్ బలగాలను రప్పించి ముందు జాగ్రత్త చర్యగా భద్రతను కట్టుదిట్టం చేశారు.

## తుమ్మిడిహట్టిపై హరీష్ అబద్ధాలు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : తుమ్మిడిహట్టి బ్యారేజ్, చేవెళ్ల-ప్రాణాహిత బ్యారేజ్ నిర్మాణా నికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,. అయితే ఇప్పటి వరకు అంచనాలపై ఎలాంటి లెక్కలు సిద్ధం చేయలేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. దీనిపై అబద్దపు లెక్కలు కట్టిన హరీష్ రవు తీరుపై మంత్రి మండిపడ్డారు. మాజీ మంత్రి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా స్పందించారు.

## అరచేతిలో వైకుంఠం చూపించి.. ఇప్పుడు చుక్కలు చూపిస్తున్నారు

- మళ్లీ కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుతారు
- అభివృద్ధి అంటే బీఆర్ఎస్ :మాజీ మంత్రి కేటీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : అరచేతిలో వైకుంఠం చూపించి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చుక్కలు చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాదులో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న లక్ష మందికి గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. లక్ష మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించింది నిజం కాదా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని ఒక్కో నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. పక్క బస్తీలోకి వచ్చిన బుల్డోజర్ కచ్చితంగా రేపు మీ ఇంటి ముందు కూడా వస్తుందని పేర్కొన్నారు. పేదవాడి కడుపు కొడుతున్న ఈ ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పాలి అని కేటీఆర్

వివరాలు 8లో..

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
20-09-2025


## శిక్షల శాతం పెంచేలా దర్యాప్తు చేయాలి

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



ముదిగొండ, బోనకల్, చింతకాని పోలీస్ స్టేషన్ అధికారులతో శుక్రవారం జరిగిన సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కీలక సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదులను వెంటనే నమోదు చేయాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. కేసుల దర్యాప్తును అత్యున్నత ప్రమాణాలతో పూర్తి చేసి శిక్షల శాతం పెంచాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్ కు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు అక్రమ రవాణా, దందాలు, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ పెంచి, పెట్రోలింగ్ బలోపేతం చేసి ప్రజలకు ధైర్యం కల్పించాలన్నారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను ఎదుర్కొనేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని, సిసిటివిలను సమర్థంగా ఉపయోగించాలని సూచించారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. రానున్న ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, రైతులకు యూరియా పంపిణీ సమయంలో సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సిసిఆర్బి ఇన్స్పెక్టర్లు స్వామి, మురళి, ఎస్సైలు పాల్గొన్నారు.

## నూతన తాసిల్దారు బాబ్జి ప్రసాద్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని
చింతకాని మండలానికి కొత్తగా నియమితులైన తాసిల్దారు బాబ్జి ప్రసాద్‌ను బీఆర్ఎస్ మండల నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు మంకెన రమేష్, వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు, మాజీ ఎంపీపీ పొనుగోటి రత్నాకర్, యూత్ అధ్యక్షుడు పిన్నెల్లి శ్రీనివాస్, గడ్డం శ్రీను, నన్నక నరసింహారావు, పచ్చగాని కొండలు, కోలేటి రాధాకృష్ణ, జానీమియా, పరిశుద్ధ రావు, ఎస్.కె. మదర్, జల్లి ఉపేందర్, షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన బాబ్జి ప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల నూతన తాసిల్దారుగా బాబ్జి ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే రవి రెవెన్యూ కార్యాలయం సిబ్బంది , జిపిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు సమయపాలన పాటిస్తూ ఆఫీసుకు వచ్చే ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని పరిష్కారం దిశగా కృషి చేయాలని కోరారు.

## అమేజ్ రకం ప్రతి సాగుతో రైతుకు అధిక ఆదాయం..

### రాశి సీడ్స్ వారి ఆధ్వర్యంలో పంట ప్రదర్శన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ
చంద్రుగొండ మండలం గానుగపాడు గ్రామంలో రైతు ఇంజం అప్పారావు సాగుచేసిన అమేజ్ రకం పత్తి పంటను రాశి సీడ్స్ వారి ఆధ్వర్యంలో పంట ప్రదర్శన కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కంపెనీ ఏరియా మేనేజర్ ఎం రమణ కుమార్ మాట్లాడుతూ అమేజ్ పంట దగ్గర కాపుతో పెద్ద సైజు కాయలతో ముందుగా కాపు వస్తున్నది తెలియజేశారు. అమేజ్ సాగుచేసిన రైతు మాట్లాడుతూ ఈ సంవత్సరం అధిక వర్షాలను తట్టుకొని మిగిలిన రకాల కంటే అధికంగా కాపు ఉందని తెలియజేశారు. అదేవిధంగా అన్ని రకాల భూముల్లో పంట బాగా రావడంతో పాటు పంట దిగుబడి కూడా అధికంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్ లేళ్ల వెంకటరెడ్డి కంపెనీ ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.



## గంటలో 180 సూర్య నమస్కారాలు

### సాధించిన మద్ది శంకర్
### అంతర్జాతీయ యోగ బుక్ ఆఫ్ రికార్డులో నమోదుకు ప్రయత్నం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-
ఒక్క గంటలో ఆగకుండా 180 సూర్య నమస్కారాల సెట్స్, 2160 స్టెప్స్ పూర్తి చేసి యోగాలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించారు పట్టణానికి చెందిన మద్ది శంకర్. గురువారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో యోగా గురువులు, ప్రభుత్వ అధికారులు, స్థానిక పుర ప్రముఖుల సమక్షంలో ఆయన ఈ మైలురాయిని సాధించి, యోగ పేజీలో తనకంటూ ఒక పేజీని కేటాయించుకున్నారు. ఈ సందర్భంగా మద్ది శంకర్ మాట్లాడుతూ, సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో యోగ గురువు ముల్కల్ల శంకర్ శిక్షణలో యోగాను అభ్యసించి, గత కొంతకాలంగా ప్రత్యేకంగా సూర్య నమస్కారాల పైన శ్రద్ధ వహించడం జరిగిందని తెలిపారు. సూర్య నమస్కారాలలో ఉన్న ప్రత్యేకతను చాటి చెప్పాలనే ధృఢ సంకల్పంతో, మన ప్రాంతంలో యోగా, సూర్య నమస్కారాల విశిష్టతను తెలియపరచేందుకే, అదేవిధంగా అంతర్జాతీయ యోగా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు కొరకు యోగా గురువులు, ప్రభుత్వ అధికారులు, స్థానిక పుర ప్రముఖుల సమక్షంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్య నారాయణ, ఒలంపిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కోశాధికారి కనపర్తి రమేష్, హిందూ ఉత్సవ కమిటీ నాయకుడు గోవర్ధనగిరి అనంత చార్యులు హాజరై, మద్ది శంకరును అభినందించారు. ఈ సందర్భంగా ఈ మైలురాయి సాధించిన మద్ది శంకర్ ను శాలువాతో, పూలమాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాలలో ఏఈఈ జే పోశం, సింగరేణి కాంట్రాక్టర్ బర్ల సదానందం, యోగా గురువులు రేవెల్లి రాజలింగు, మెడికల్ అధికారి డాక్టర్ అద్వైత, స్కోరర్ గంప అనిల్, కార్యక్రమ కోఆర్డినేటర్ షానవాజ్, యోగా గురువు ముల్కల్ల శంకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సింగరేణి యోగా క్లబ్ సభ్యులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు, యోగా గురువులు పాల్గొన్నారు.

## విద్యా-వైద్య రంగాలను నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

### పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్

మహబూబాబాద్, టైమ్స్ ఆఫ్ వార్త జిల్లా ప్రతినిధి
మహబూబాబాద్ జిల్లా సిపిఐ ఎంఎల్ న్యూడెమో పార్టీ కార్యాలయంలో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో విద్యా-వైద్య రంగ సమస్యలపై విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని తీవ్రస్థాయిలో విమర్శించారు. రియంబర్స్మెంట్ ఫీజులు, స్కాలర్షిప్‌లు నెలల తరబడి విడుదల కాక విద్యార్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "ఫీజులు రాక కాలేజీలు విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల వారు చదువు మధ్యలోనే మానేయాల్సి వస్తోంది. ఇది పేద విద్యార్థుల కలలను తాకట్టు పెట్టినట్లే" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టళ్ల పరిస్థితి దయనీయంగా ఉందని దేవేందర్ విమర్శించారు. "సొంత భవనాలు లేక అద్దె గదుల్లో విద్యార్థులు అతి కష్టాలతో ఉంటున్నారు. తాగునీరు, పౌష్టికాహారం లేక విద్యార్థులు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు" అని తెలిపారు. హాస్టళ్లకు శాశ్వత భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. వైద్య రంగంలోనూ అలాంటి నిర్లక్ష్యం కొనసాగుతోందని పేర్కొన్నారు. "ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది, ఔషధాల కొరత వల్ల పేదలకు నరకయాతన తప్పడం లేదు. ప్రతి గ్రామానికి సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి. ఆరోగ్య సదుపాయాలు అందరికీ హక్కు" అని అన్నారు. విద్య, వైద్య రంగాల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గట్టిగా డిమాండ్ చేశారు. లేదంటే పిడిఎస్యు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో పిడిఎస్యు నాయకులు నవీన్, విక్రమ్, పవన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ వసూళ్ల పై కోరడా

### చిన్న మండవ మునేటి ప్రాంతం పరిశీలించిన అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని
గత కొన్ని నెలల కాలం నుండి చిన్నమండవ మున్నేరు పారివాహ ప్రాంతాల్లో కొంతమంది వ్యక్తులు ఇసుక ట్రాక్టర్ల వద్ద నుండి అక్రమంగా వసూలు చేసే విషయాన్ని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు కలెక్టర్ దృష్టికి ఫిర్యాదు చేసిన విషయం విధితమే. ఇట్టి విషయంపై ఖమ్మం ఆర్డీవో, ముదిగొండ తాసిల్దార్, చింతకాని తహసిల్దార్ ,వైరా సీఐ ,గ్రామస్తులు సమక్షంలో విచారణ నిర్వహించారు. దౌర్జన్యంగా అక్రమంగా ఇందిరమ్మ పనులు లబ్ధిదారుల నుంచి మోసపూరితంగా ఇసుక ట్రాక్టర్ల వద్ద నుండి వసూలు చేసే లంకాధిపతులపై చట్టరితే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులు కోరారు. నష్ట నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ నాయకులుగ్రామస్తులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచాలి

### మందమర్రి నుండి మంచిర్యాలకు బస్సు ట్రిప్పులు పెంచాలి
### యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంచిర్యాల డిపో మేనేజర్ కు వినతిపత్రం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని మార్కెట్ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని టిజిఆర్టిసి బస్సు సౌకర్యం మెరుగుపరచాలని, మందమర్రి మార్కెట్ నుండి మంచిర్యాలకు బస్సు ట్రిప్ లు పెంచాలని యువజన కాంగ్రెస్ నాయకులు డిమాండ్. మందమర్రి నుండి మంచిర్యాలకు, హైదరాబాద్ కు వెళ్లే బస్సులు మార్కెట్ లోపల ఆపాలని కోరుతూ శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ సీరం జనార్ధన్ కు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లా డుతూ, గత కొన్ని సంవత్సరాలుగా మందమర్రి మార్కెట్ నుండి మంచిర్యాల, హైదరాబాద్ కి వెళ్లే విద్యార్థులు,వివిధ దుకాణాలలో, షాపింగ్ మాల్ లో పనిచేసే ప్రజలు,ఉపాధి కొరకు నిరంతరం ప్రయాణిస్తున్న పట్టణ ప్రజలు, ముఖ్యంగా సింగరేణి కార్మికులు పడుతున్న ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని, మందమర్రి మార్కెట్ నుండి మంచిర్యాలకు బస్సు వేయాలని కోరారు. అది వీలు గాని పక్షంలో బెల్లంపల్లి నుండి మంచిర్యాలకు వెళ్లే బస్సులను ఉదయం 3 ట్రిప్ లు, సాయంత్రం 3 ట్రిప్ లు మార్కెట్ లోపలికి వచ్చి, వెళ్లాలని సూచించారు. ముఖ్యంగా మందమర్రి మార్కెట్ నుండి హైదరాబాద్ కి గత కొద్ది కాలం నుండి బస్సులు రావడం లేదని తెలిపారు. సమస్యలపై డిపో మేనేజర్ సీరం జనార్ధన్ సానుకూలంగా స్పందించారన్నారు. వారం రోజులలో మందమర్రి మార్కెట్ నుండి హైదరాబాద్ కి బస్సు వేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదే విధంగా మందమర్రి మార్కెట్లో ఉదయం 9 గంటలకు వెళ్లే మంచిర్యాల బస్సు, 20 నిమిషాల పాటు మార్కెట్ టిజిఆర్టిసి బస్టాండ్ లోనే ఆపుతామని హామీ ఇచ్చారన్నారు. అతి త్వరలో మార్కెట్ నుండి మంచిర్యాలకు ఒక ట్రిప్ బస్సుని పెంచుతామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువజన కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్,రామసాని సురేందర్, ఎండి తౌసిఫ్,బొజ్జ గణేష్,రేగుంట కిరణ్,మేరుగు సతీష్,సాయి కిరణ్ లు పాల్గొన్నారు.

## అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

### ప్రభుత్వ నిబంధనల మేరకు జాతీయ రహదారి విస్తరణ
### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి/మందమర్రి రూరల్:-
ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం ఆయన మండల తహశీల్దార్ కార్యాలయాన్ని తహశీల్దార్ పి సతీష్ కుమార్ తో కలిసి సందర్శించి, రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వివిధ సేవల కొరకు కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల గౌరవంగా వ్యవహరించాలని, విధులు బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు. జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియలో భాగంగా పనులను నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి, నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి, వంటశాల, మధ్యాహ్న భోజన నాణ్యత, తరగతి గదులు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ, అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించి, నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధులలో సమయపాలన పాటించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్య బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తదనంతరం మండల కేంద్రంతో పాటు వెంకటాపూర్ గ్రామంలో సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేశారు. వెంకటాపూర్ గ్రామంలో నర్సరీని సందర్శించి, మొక్కల సంరక్షణపై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఎం సత్యనారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి రాథోడ్, వెంకటాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కె ప్రశాంత్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (20-09-2025)_times of varha main (13-2).qxd 9/20/2025 9:27 AM Page 3



# కార్మికులకు 40 శాతం లాభాల వాటా చెల్లించాలి

## సెప్టెంబర్ 24న టిఎన్టియుసి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
సింగరేణి సంస్థకు 2024 -25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సింగరేణి వచ్చిన సమస్త నికర లాభాలను ప్రకటించి, సింగరేణి కార్మికులకు లాభాల వాట తక్షణమే ప్రకటించాలని, కార్మికులకు, కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల్లో భాగస్వామ్యం కల్పిస్తూ, 40 శాతం లాభాల వాటా ప్రకటించి, చెల్లింపు తేదీని ఖరారు చేయాలని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టిఎన్టియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణి రామ్ సింగ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని టిఎన్టియుసి కార్యాలయంలో టిఎన్టియుసి ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మణి రామ్ సింగ్ మాట్లాడుతూ, సింగరేణి కార్మికులు సింగరేణి ప్రగతికి పునాదులుగా నిలుస్తూ, గత సంవత్సరం 69.06 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి, 96 శాతం వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకొని, రికార్డ్ స్థాయిలో డిస్పాచ్ నమోదు చేశారని తెలిపారు. సింగరేణి కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను సహకారం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా సింగరేణిలో నూతన బదిలీ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతన చట్టం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రూ.26 వేలు తగ్గకుండా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్ లను పర్మనెంట్, కాంట్రాక్ట్ కార్మికులకు అలాట్మెంట్ చేయాలని కోరారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం నూతన బొగ్గు గనులను తీసుకురావాలని, పెర్క్ పై తిరిగి చెల్లించాలని, డిస్మిస్ కార్మికులను తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారానికై యూనియన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 24నన గోలేటి ఏరియా జిఎం కార్యాలయం ఎదుట ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని కార్మికుల అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు గద్దల నారాయణ, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు ఓ జీవరత్నం, మందమర్రి ఏరియా కార్యదర్శి ఎం వెంకటస్వామి, నాయకులు పాషా, డి చంద్రమౌళి, పంతం యాదగిరి, గోలేటి ఇంచార్జ్ గంగయ్య, నాయకులు ఎస్ఎస్ పాండే, బొల్లు మల్లయ్య, గంగాధర్ గౌడ్, రాజయ్య, సిహెచ్ రమేష్, మేకల నర్సింగ్, మాసాడి గోపాల్, బొల్లు సత్యనారాయణ, ఎం నవీన్, ఎస్ రవికుమార్ లు పాల్గొన్నారు.

# ఇబ్బందులు లేకుండా బతుకమ్మ ఏర్పాట్లు ఉండాలి

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**
భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ లోనే పూలతో బతుకమ్మను చేసి గౌరమ్మను పూజించే సంప్రదాయం వందల సంవత్సరాలుగా కొనసాగుతోందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఉదయం రంగధాముని చెరువు (ఐ.డి.ఎల్.) బతుకమ్మ పనులు పరిశీలించి బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, సంబంధిత అధికారులతో కలిసి బతకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూకట్ పల్లి లో అమావాస్య ముందు రోజు నుంచే బతుకమ్మ వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. గతంలో బతుకమ్మలను మురికి నీటిలో వేసేవారని బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రత్యేకంగా మంచినీటితో కోనేరులు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో బతుకమ్మ పండుగకు మహిళకు చీరలు పంపిణీ చేసేవాళ్ళం, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నుంచి చీరలు ఇవ్వడం మానేశారు అని విమర్శించారు. తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మను అందరూ కలిసి ఘనంగా జరుపుకోవాలని, పిలుపునిచ్చారు. ఐడిఎల్ చెరువు, బొయిని చెరువు ప్రాంతాల్లో అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పండుగ రోజున విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. కోనేరుల్లో మంచి నీటిని నింపాలని, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కార్యక్రమల మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు , వెంకటేష్, ప్రభాకర్ గౌడ్, సంబందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# కోలిండియా స్థాయి పోటీలో రాణించాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



సింగరేణి క్రీడాకారులు కోలిండియా స్థాయి జరిగే పోటీల్లో అత్యధిక ప్రతిభ కనబరిచి, రాణించాలని ఏరియా ఎస్ఓటు విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ లు తెలిపారు. ఏరియా వర్క్స్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్(డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 21 వార్షిక క్రీడల్లో భాగంగా పట్టణంలోని స్థానిక సిఈఆర్ క్లబ్ లో శుక్రవారం నిర్వహించిన నియర్ బై ఈవెంట్ పోటీలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై, పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి సిఎండి ఎన్ బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు, కళాకారులు కోలిండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి, సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారన్నారు. సీనియర్ క్రీడాకారులు సంస్థలో పని చేస్తున్న యువ ఉద్యోగులను, క్రీడలకు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శారీరక దృఢత్వానికి సైతం తోడ్పడతాయని తెలిపారు. ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారవుతారన్నారు. ఈకార్యక్రమంలో క్రీడల గౌరవ కార్యదర్శి, సీనియర్ పిఓ ఎం కార్తీక్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ అశోక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివకృష్ణ, జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలు పరిష్కరించకుండా ఆందోళనలు ఉధృతం

## గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ఎదుట ధర్నా



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
సింగరేణి యాజమాన్యం సింగరేణికి 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన నికర లాభాలను ప్రకటించి, అందులో నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటా చెల్లించాలని, కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కార్యదర్శి ఎండి అక్బర్ ఆలీ, బ్రాంచ్ నాయకులు శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, భీమనాథుని సుదర్శన్, కంది శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా నివసిస్తున్న చలో జిఎం కార్యాలయం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏరియా జిఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం సింగరేణి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని, కార్పొరేట్ స్థాయిలో జరిగిన స్ట్రక్చరల్ సమావేశాలలో ప్రధాన డిమాండ్లైన సొంతింటి కల, పెర్క్ పై ఐటి యాజమాన్య తిరిగి చెల్లించడం తదితర డిమాండ్లపై ఉత్తర్వులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి చెల్లించాల్సిన సుమారు 43 వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. నూతన బొగ్గు గనులను తెప్పించి, సింగరేణి ఎదుగుదలకు, కార్మికుల సంక్షేమానికి యాజమాన్యం దృష్టి పెట్టాలన్నారు. స్ట్రక్చరల్ సమావేశాల్లో యాజమాన్యం ఒప్పుకున్న సమస్యలన్నింటిపై వెంటనే ఉత్తర్వులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో అందరిని కలుపుకొని, పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్, ఏరియా కమిటీ నాయకులు, అన్ని గనుల, విభాగాల పిట్ కార్యదర్శులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోర్లం అంగన్వాడి కేంద్రంలో పోషక మాసం ఉత్సవాలు..



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
పోషణ మాసంలో భాగంగా బాన్సువాడ సెక్టార్, బొర్లం గ్రామ పంచాయతీ పరిధిలోగల అంగన్వాడీ కేంద్రాలలో శుక్రవారం 1. తండ్రులు/సంరక్షుల(మగవారు) కి అనుబంధ ఆహార తయారీపై వంటకాల పోటీలు. 2. తండ్రులతో పోషకఆహారంప్రతిజ్ఞలు. అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తల్లులకు కుటుంబ సభ్యులకు పోషకాహారం గురించి అవగాహన కలిగించడంజరిగింది. ఈకార్యక్రమంలో సిడిపిఓ సౌభాగ్య, సూపర్వైజర్ మాధురి, అంగన్వాడీ టీచర్స్ విజయలక్ష్మి, పద్మ,పంచాయతీ సెక్రెటరీ, ఏఎన్ఎం, ఆశ వర్కర్, స్కూల్ టీచర్స్, గ్రామస్తులు, బాలికలు, పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు జన్మదినం.. మెగా రక్తదాన శిబిరం

## ప్రైవేట్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహణ

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు జన్మదినం సెప్టెంబర్ 21ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో ప్రైవేట్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని తెలుపగా, ప్రైవేట్ విద్యా సంస్థలు, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాల, కళాశాలల అధ్యాపకులు, బోధన, బోధనేతర సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 పైగా యూనిట్ల రక్తాన్ని స్వీకరించి, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమం సమాజానికి విద్యా సంస్థల సామాజిక బాధ్యతను ప్రతిబింబించే కార్యక్రమం అని,ఇది నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, రక్తదానం అనేది మహా ప్రాణ దానమని, ఒక యూనిట్ రక్తంతో మూడు ప్రాణాలు కాపాడగలమని తెలిపారు. సమాజంలో అవసరమైన ప్రతి ప్రాణానికి జీవ దాతగా నిలువ గల ఈ సేవలో భాగస్వాములైన అందరినీ ఆయన అభినందించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన రక్త దాతలకు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాలల అధ్యక్షుడు రమణ, రాష్ట్ర ట్రస్మా నాయకులు రాపోలు విష్ణువర్ధన్ రావు, సురభి శరత్ కుమార్, వై బాలాజీ, ఉస్మాన్ పాషా, ఎండి సాదిక్ పాషా, ట్రస్మా మండల అధ్యక్షుడు దుర్గాప్రసాద్, డిగ్రీ కళాశాల రాష్ట్ర ఎగ్జిక్యూటివ్



సభ్యులు నరసయ్య, యూనివర్సిటీ కోశాధికారి ఉదారి చంద్రమోహన్ గౌడ్, ఆల్ఫోర్స్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, శ్రీహర్ష కళాశాల ప్రిన్సిపల్ మనోహర్ రెడ్డి, మిమ్స్ కళాశాల అధినేత శ్రీనివాస్ రాజు, వాగ్దేవి కళాశాల కరస్పాండెంట్ పెట్టెం మల్లయ్య లు పాల్గొన్నారు.

# అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను అమలుపరచాలి

## విధులు బహిష్కరించి, న్యాయవాదుల నిరాహార దీక్ష

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-.**
దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న న్యాయవాదులపై దాడులను నిరసిస్తూ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి, నిరాహార దీక్ష నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండవరం జగన్ మాట్లాడుతూ, గత కొన్ని నెలలుగా దేశ, రాష్ట్రవ్యాప్తంగా నిత్యం న్యాయవాదులపై అధికంగా దాడులు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవలే రాష్ట్రంలో నాగుల్ కర్నూల్, నాంపల్లి తదితర వేరువేరు బార్ అసోసియేషన్ పరిధిలో క్రిమినల్ కోర్ట్ అడ్వకేట్లపై దాడులు జరిగాయని గుర్తు చేశారు. న్యాయవాదులపై ఈ దాడులను నిరసిస్తూ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు విధులను బహిష్కరించి, నిరసన వ్యక్తం చేస్తూ, ఒక్కరోజు నిరవధిక నిరాహార దీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను అమలు పరచకపోతే, భవిష్యత్తులో ఆందోళనలు ఉధృతం చేస్తూ, నిరవధిక నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలకు పూనుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఆందోళన కార్యక్రమానికి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఎం రవీందర్ రావు, న్యాయవాదులు కొత్త సత్తయ్య, కర్రె లచ్చన్న, గడిగొప్పుల



మురళీధర్, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు సంఘీభావం తెలిపి, ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ కోశాధికారి దత్తాత్రేయ, స్పోర్ట్స్ కార్యదర్శి రంగు వేణు కుమార్, లైబ్రరీ కార్యదర్శి వడ్లకొండ రంజిత్ కుమార్ గౌడ్, ఈసీ సభ్యులు పెసర శ్రీకాంత్, బార్ అసోసియేషన్ న్యాయవాదులు గాజుల రమణారెడ్డి, సంతోష్ గౌడ్, సెల్వరాజ్, అగుల్వాటీ సత్యనారాయణ లు పాల్గొన్నారు.

# సిపిఎం చెన్నూరు మండల కార్యదర్శి బొడెంకి చందుకు ఘన సన్మానం




**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-.**
సిపిఎం పార్టీ చెన్నూరు మండల కార్యదర్శిగా ఎన్నికైన బొడెంకి చందు ను జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో జన్మభూమి నగర్ లో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో చందు ను శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ, జిల్లాలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన బిసి ఉద్యమకారుడు బొడెంకి చందు సిపిఎం పార్టీలో సుదీర్ఘకాలం పనిచేస్తూ, చేస్తున్న పోరాటాలు గుర్తించి, పార్టీ ఆయనని చెన్నూరు మండల కార్యదర్శిగా నియమించడం హర్ష నియమని తెలిపారు. సిపిఎం పార్టీలో సుదీర్ఘకాలం పని చేస్తూ, పేద ప్రజల హక్కుల కోసం, సమస్యలపై చందు అలుపెరగని పోరాటం చేస్తున్నరని తెలిపారు. ఈ పోరాటంలో భాగంగా ప్రభుత్వం ఆయనని అక్రమ కేసులు నిర్బంధించిందని, అయినప్పటికీ సమసమాజ స్థాపనే ధ్యేయంగా పోరుబాటలో ప్రయాణిస్తున్నారన్నారు. చందు రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అధికరించి, మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం సన్మాన గ్రహీత చందు మాట్లాడుతూ, ముందుగా బీసీ సంఘం నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధనకై తన వంతు బాధ్యతగా పోరాడుతూ, అట్టడుగు వర్గాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. బీసీ సమాజం సంఘటితంగా ఉద్యమ కార్యచరణలో భాగస్వామ్యులై, బీసీల హక్కుల సాధనకే పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, వాడ బలిజ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు బొడెంకి మహేష్, బీసీ నాయకులు చలిమల అంజయ్య, గగ్గూరి సత్తయ్య, రాజన్న లు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో స్వేచ్ఛా భారత్

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సేవ పక్షంలో భాగంగా శుక్రవారం జిల్లాలోని కోటపల్లి మండలంలో బిజెపి ఆధ్వర్యంలో స్వచ్ఛా భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు, సేవా పక్షం జిల్లా కన్వీనర్ పట్టి వెంకటకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ లు ముఖ్య అతిథులుగా హాజరై, స్వచ్ఛా భారత్ కార్యక్రమంలో భాగంగా కోటపల్లి లోని బస్టాండ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు దేశ వ్యాప్తంగా సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా కోటపల్లి మండలంలో స్వచ్ఛా భారత్ నిర్వహించి చెత్త, ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు తొలగించి శుభ్రం చేయడం జరిగిందన్నారు. ప్రజలకు అందరూ సైతం తమ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మన పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంటేనే మంచి ఆరోగ్యం ఉంటుందని తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగానే దేశంలో ఉచిత మరుగుదొడ్లు నిర్మించిన ఘనత నరేంద్ర మోడీ ది అని గుర్తు చేశారు. మోదీ జన్మదినం సందర్భంగా రాబోయే రోజుల్లో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండల బిజెపి నాయకులు కందుల వెంకటేష్, నాయకులు వడ్లకొండ రాజేష్, కాసెట్టి నాగేశ్వరరావు, పెద్దింటి పున్నం చందు, మంత్రి రామయ్య, దుర్గం సంధ్య, నరసింహులు, రాళ్లబండి శ్యాంసుందర్, కామెర అంకయ్య, సుంకే నాగేష్, జిమ్మిడే రాజబాబు, సేగం చంద్రయ్య, మంత్రి లచ్చయ్య లు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
20-09-2025


# జగదేవ్‌పూర్ చౌరస్తా రోడ్డు వెడల్పు పనుల శ్రీకారం

## కబ్జాల తొలగింపు పనులు చేపట్టి మాట నిలబెట్టుకున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం

- మున్సిపల్ స్థలాలు, రోడ్ల కిరివైపులా నిర్మించిన అక్రమ కబ్జాలను తొలగించిన భువనగిరి మున్సిపల్ కమిషనర్, అధికారులు,ట్రాఫిక్ పోలీస్ అధికారులు
- భువనగిరి ప్రధాన రోడ్డు కిరువైపులా ఉన్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, టీ స్టాళ్లు, పళ్ళ దుకాణాలు, పాన్ షాప్ లు, మార్వాడిలా గప్ చుప్ బండ్లు, కూరగాయల దుకాణాలు స్వచ్ఛందంగా తొలగించుకోవాలి?
- అనుమతులేని సెల్లార్లలో ఉన్న దుకాణాల సముదాయాలను తొలగించుకోవాలి?
- ఆదేశాలను ఉల్లంఘిస్తే గడువు అనంతరం అధికారులే తొలగిస్తారు??
- ఆక్రమణదారులకు హెచ్చరించిన భువనగిరి మున్సిపల్ కమిషనం జి.రాజలింగం



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి

యాదాద్రి జిల్లా కేంద్రంలోని చారిత్రాత్మక భువనగిరి మున్సిపాలిటీ పట్టణాన్ని నగరంగా తీర్చిదిద్దుతానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రకటించిన పక్షం రోజులలోనే తను పట్టణ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. భువనగిరి రోడ్డు వెడల్పులో భాగంగా నిర్మించిన మున్సిపల్ స్థలాలను అనుమతులు లేకుండా ఆక్రమించుకొని నిర్వహిస్తున్న దుకాణాల యజమానులు స్వచ్ఛందంగా తామిచ్చిన గడువులోపుగా తొలగించు కొనకపోతే తమ అధికారులే తొలగించడం జరుగుతుందని ఇటీవల తెలపడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ జి రాజలింగం తెలిపారు. ముందస్తుగా ప్రమాదకరంగా మారిన జగదేవ్ పూర్ నుండి తుర్కపల్లి పోయే రోడ్డు మాస్టర్ ప్లాన్, జాతీయ రహదారుల పథకం ప్రకారం 100 పెట్ల రోడ్డు గా గుర్తించబడి ఉన్నది. రోడ్డుకిరివైపులా కబ్జాలకు గురి కావడంతో ఈ రోడ్డు డెత్ కానర్గా గుర్తించబడింది. గతం నుండి ఇటీవల కాలంలో చోటు చేసుకున్న ప్రమాదాలలో ఎందరో తమ ప్రాణాలను కోల్పోయినట్లు గుర్తించడం జరిగింది. ఈ మేరకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ భాస్కరరావు, రాచకొండ పోలీస్ డిసిపి, రాచకొండ ట్రాఫిక్ పోలీస్ ఏసీపి, జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్, పంచాయత్ రాజ్ డి ఈ, టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఇతర ఉన్నత అధికారుల తో సమావేశమై పట్టణం ప్రధాన రహదారి, చెబితేపూర్ రోడ్ ఇరువైపులా కబ్జాలం తొలగించి సుందరంగా తీర్చిదిద్దాలన్న ఎమ్మెల్యే గారి ఆదేశాలతో శుక్రవారం ఆక్రమణ తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. భవిష్యత్తులో ఎమ్మెల్యే గారి ఆదేశాల ప్రకారం జగదేపూర్ చౌరస్తా జంక్షన్, అంబేద్కర్ చౌరస్తా జంక్షన్, ప్రిన్స్ హొటల్ జంక్షన్, హైదరాబాద్ రోడ్ జంక్షన్ లను ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్యే గారి ఆకాంక్షలకు అనుగుణంగా ఈరోజు రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టి, హెచ్చరికలను జారీ చేశారు. ఇది ఏమైనా హైదరాబాద్ కు సమీపంలోని భువనగిరిని మహానగరంగా తీర్చిదిద్దాలంటే ప్రధాన రోడ్లలో ఉన్న ఆక్రమాలను స్పెషల్ డ్రైవ్ చేయబట్టి తొలగిస్తేనే వానగిరి మున్సిపాలిటీకి తగిన గుర్తింపు వస్తుందన్న ఎమ్మెల్యే ఆశయాలను అధికారులు పూనుకోవడం



ఘమనార్వం అని పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రాజీవ్ గాంధీ హైవేలో కలిగి ఉన్న ప్రజ్ఞాపూర్ నుండి విజయవాడకు వెళ్లే జాతీయ రహదారి కావడంతో ఇతర రాష్ట్రాల నుండి వేలాది, భారీ లోడ్ లారీలు, 40 ఫీట్ల పొడవు కలిగివున్న కంటైనర్లు ఈ దారి నుండి వెళ్లి చిట్యాల సమీపంలోని హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి కి వెళుతుంటారు. నిత్యం వేలాది వాహనాలు ప్రయాణం చేసే ఈ రహదారిలో జగదేకూర్ చౌరస్తా అతి ప్రమాదకరమైన చౌరస్తాగా అధికారులు గుర్తించడంతో భువనగిరి ఎమ్మెల్యే కుమ్మం అనిల్ కుమార్ రెడ్డి పట్టుదలతో జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ ఇతర అధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకొని నిధులను మంజూరు చేయించడంలో విజయం సాధించడంతో భువనగిరి పట్టణానికి మహర్దశ సంతరించనున్నదని పట్టణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ జీవితం ఆదర్శ ప్రాయం

## బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

దేశ ప్రధాని నరేంద్ర మోడీ జీవిత చరిత్ర అందరికీ ఆదర్శప్రాయం అని బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా సేవాపక్ష కార్యక్రమంలో భాగంగా మహిళా మోర్చా ఆధ్వర్యంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు, సేవా పక్షం జిల్లా కన్వీనర్ పట్టి వెంకటకృష్ణ, సేవా పక్షం కో కన్వీనర్ పాకాల శ్రీలత లు శుక్రవారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు నగనూరి వెంకటేశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేద కుటుంబ నుండి వచ్చి, చదువుకుంటూనే తల్లిదండ్రులకు వ్యాపారంలో సహాయపడుతూ, రైల్వే స్టేషన్ చాయ్ అమ్మే స్థాయి నుండి ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకునే స్థాయికి ప్రధాని నరేంద్ర మోడీ చేరారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అందుగుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు అక్కల రమేష్, సీనియర్ నాయకులు డివి దీక్షితులు, పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్, మండల అధ్యక్షుడు జనార్ధన్, పట్టణ ఇంచార్జ్ సంజీవరావు, నాయకులు ధార రవి సాగర్, పోతులూరి రాజేందర్, రంగు శ్రీనివాస్, శనిగారపు శ్రీనివాస్, దుర్గం సత్యంబాబు, గాదె రాములు, రామకృష్ణాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి పద్మ, మహిళ నాయకురాలు ప్రియాంక, పోతులూరి లలిత, సంధ్య, రజిత, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె పురుషోత్తం, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ , పీజీ కళాశాలలో అంబరాన్నింటిన బతుకమ్మ సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో భాగమైన బతుకమ్మ పండుగ సంబరాలు శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి డిగ్రీ, పీజీ కళాశాలలో అంబరాన్నంటాయి.కళాశాల ప్రిన్సిపల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ మాట్లాడుతూ,కళాశాల విమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ పండుగ వేడుకలను ఏర్పాటు చేశామని.ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థిని,విద్యార్థులకు,అధ్యాపకులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ముందస్తు బతుకమ్మ సంబరాల కోసం కళాశాల మైదానంలో పెద్ద ఎత్తున షామియానా ఏర్పాటు చేసి,మహిళా అధ్యాపకులు,విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారి, బతుకమ్మ ఆటను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు,విద్యార్థులు బతుకమ్మ ఆటపాటలతో హెూరెత్తించారు. బతుకమ్మ పాటలకు తగ్గట్టుగా నృత్యాలు చేస్తూ కార్యక్రమాన్ని ఆద్యంతం ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మలను స్థానిక పోచమ్మ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, ఉమెన్ ఎంప వర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ ఎంఏ రేష్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు,అధ్యాపకులు, సూపరింటెండెంట్ పుప్పాల శ్రీనివాస్,భోజనేతర సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలోని సమర్థ విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తుగా శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ పండుగలు మత సామరస్యానికి ప్రతీకలని,ఐక్యతకు నిదర్శనమని అన్నారు. సహజ సిద్ధంగా దొరికే రంగురంగుల పూలతో బతుకమ్మను నిర్వహిస్తారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మను ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోందని ఆయన అన్నారు. అనంతరం బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో అలరింపచేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా టిఎల్ఎం మేళాకు జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య, ఇతర అధికారులతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల భవితవ్యాన్ని వారి జీవితాలను తీర్చిదిద్దే బాధ్యత గల వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. పిల్లల తల్లిదండ్రులలో దినసరి కూలీలు, ఉద్యోగులు, అనేక రంగాలలో పనిచేస్తున్న వారు ఉంటారని, తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉన్నతమైన విద్యను అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తారని తెలిపారు. పిల్లల అవసరాలు తీర్చి ఏకాగ్రతతో చదువుకునేందుకు అవసరమైన వాతావరణాన్ని కల్పిస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఇంగ్లీష్, హిందీ, తెలుగు భాషలలో చదవడం, రాయడం, మాట్లాడడం తప్పనిసరిగా వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. సాధారణ విద్యార్థుల కంటే ఉపాధ్యాయుల పిల్లలలో అభ్యసన నైపుణ్యాలు మెరుగ్గా ఉంటాయని, ఇదే స్థాయిలో విద్యార్థులందరిలో పఠన సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. తల్లితండ్రులు తమ పిల్లలకు మెరుగైన విద్యను అందించేందుకు ఇతర ప్రాంతాలలో స్థిరపడి చదువు నేర్పించేందుకు కృషి చేస్తూ ఉంటారన్నారు. మానవ జీవితంలో విద్యకు అంతటి ప్రాముఖ్యత ఉంటుందని, చిన్నపిల్లలు ఏ విషయాన్నైనా త్వరగా నేర్చుకుంటారని అన్నారు. కొంత మంది చదువు లేని తల్లిదండ్రులు వారి పిల్లలకు ఉన్నత విద్యను అందించేందుకు శ్రమిస్తుంటారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించి ప్రతి విద్యార్థి చదువుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్య, అభ్యాసన ప్రమాణాలను మెరుగు పరచడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సదుపాయాల నడుమ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని, ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రహరీ గోడ, అదనపు గదులు ఇతర అనేక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి చదువు ఆవశ్యకతను తెలియజేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో అవసరమైన సదుపాయాలపై ప్రతిపాదనలు సమర్పిస్తే సమకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో వంటశాల, భోజనశాల, ఇతర సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో నూతనంగా 270 మంది ఉపాధ్యాయులను నియమించి విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పాఠశాలలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి ప్రతి రోజు క్రమం తప్పకుండా విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యేలా కృషి చేయాలని తెలిపారు. చదివితే కలిగే ప్రయోజనాలు ఆలస్యంగా తెలుస్తాయని, ఉపాధ్యాయులు లర్నింగ్, టీచింగ్ పద్ధతులను విద్యార్థులకు అర్థమయ్యేలా పాటించాలని తెలిపారు. పిల్లలు ఆటలు, పాటల ద్వారా అధికంగా నేర్చుకుంటారని, పిల్లలలో చదువుపై ఆసక్తి కలిగేలా కథలు, ఇతర అంశాల రూపంలో ఆకర్షించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం సైన్స్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆవిష్కరణలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఓటరు జాబితా 2002, 2025 లను సరి పోల్చే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, 2002, 2025 ఓటరు జాబితాల సరిపోల్చే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఓటర్ల జాబితాల మధ్య విశ్లేషణ, మ్యాచింగ్, బ్యాచింగ్ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితా పరిశీలనను వ్యవస్థీకృతంగా నిర్వహించేందుకు 4 కేటగిరీలుగా విభజించి తదనగుణంగా నిర్దేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేటగిరీ ఎ-లో 2002, 2025 రెండింటి జాబితాలోనూ ఒకే వ్యక్తి పేరు ఉన్నట్లయితే ఏ విధమైన డాక్యుమెంట్ అవసరం లేదని, ఈ చర్య స్పష్టంగా సరిపోలిన కేటగిరీగా పరిగణించబడుతుందని తెలిపారు. కేటగిరీ బి-2002 జాబితాలో పేరు లేదు, కానీ వ్యక్తి పుట్టిన సంవత్సరం 1987 కన్నా ముందు అయి ఉండాలని, అటువంటి వారు ఎన్నికల సంఘం సూచించిన 11 డాక్యుమెంట్లలో కనీసం ఒక్కటి సమర్పించాలని సూచించారు. కేటగిరీ సి లో 2002 జాబితాలో పేరు లేదు, వ్యక్తి పుట్టిన సంవత్సరం 1987 నుండి 2002 మధ్య జన్మించడంతో 18 సంవత్సరాలు కన్నా తక్కువ వయస్సు కలవారు ఒక స్వీయ డాక్యుమెంట్, కుటుంబ సంబంధిత డాక్యుమెంట్ సమర్పించాలని తెలిపారు. కేటగిరీ డి- 2002లో పేరు లేదు, 2004 తరువాత జన్మించినవారు కానీ, 2025 జాబితాలో పేరు ఉందంటే ఒక స్వీయ డాక్యుమెంట్, తల్లిదండ్రుల డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు. సెప్టెంబర్ 24లోగా నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా నివేదికలు రూపొందించాలని తెలిపారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను ఎన్నికల విభాగం అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, తహశీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

## 8 కిలోల కాంప్లెక్స్ ఓవేరియన్ ట్యూమర్ విజయవంతంగా తొలగింపు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి కొత్తగూడెం లో గల ప్రధాన ఆసుపత్రిలో నిపుణులైన వైద్యుల బృందం 65 ఏళ్ల వయస్సు గల మహిళకు 8 కిలోల బరువు గల కాంప్లెక్స్ ఓవేరియన్ ట్యూమర్ ను విజయవంతంగా తొలగించారు. ఈసందర్భంగా సింగరేణి చీఫ్ మెడికల్ అధికారి కిరణ్ రాజ్ కుమార్ , అడిషనల్ చీఫ్ మెడికల్ అధికారిని ఉష లు మాట్లాడుతూ, రోగి అనేక ప్రైవేట్ ఆసుపత్రులలో తిరిగి, ఎక్కడ శస్త్రచికిత్స చేయడం క్లిష్టం అని తెలిపిన తర్వాత సింగరేణి ప్రధాన ఆసుపత్రికి రావడంతో ఈ శస్త్రచికిత్సను సింగరేణి ప్రధాన ఆసుపత్రి బృందం సెప్టెంబర్ 19, 2025 న కంబైన్డ్ స్పైనల్, ఎపిడ్యూరల్ అనస్థీషియా కింద నిర్వహించారని తెలిపారు.రోగి హైపర్ టెన్షన్, అనీమియా, ఇతర కో-మోర్బిడిటీలతో ఆసుపత్రికి వచ్చారని, ఆమెను ఆసుపత్రి వైద్యుల బృందం క్షుణ్ణంగా పరిశీలించి, శస్త్రచికిత్సకు సిద్ధం చేసి, సఫలీకృతంగా శస్త్రచికిత్సను చేశారన్నారు. ఇదేవిధంగా సెప్టెంబర్ 12,2025 న సైతం ఇదే ఆసుపత్రిలో ఇటువంటి కాంప్లెక్స్ ఓవేరియన్ ట్యూమర్ కేసు విజయవంతంగా పూర్తి చేశారని గుర్తు చేశారు. వరుసగా రెండు ప్రధాన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించడంతో సింగరేణి ప్రధాన ఆసుపత్రి వైద్యుల నైపుణ్యం, ఆసుపత్రి అత్యాధునిక వైద్య సదుపాయాలు మరొక్కసారి నిరూపితమయ్యాయని తెలిపారు. ఈ విజయవంతమైన శస్త్రచికిత్సలో గైనకాలజీ, అనస్థీషియా, నర్సింగ్, పారామెడికల్ బృందాలు సమన్వయంతో పని చేశారన్నారు. రోగి



ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని తెలిపారు. ఈ శస్త్రచికిత్స లో పాల్గొన్న సింగరేణి ప్రధాన ఆసుపత్రి గైనకాలజిస్ట్ మాలతి, జనరల్ సర్జన్ వినూత్న, అనస్థియలిస్ట్ లు కాళేశ్వర్, కృష్ణమూర్తి, రవళిలను, ఈ సర్జరీలలో పాల్గొన్న వైద్య సిబ్బందిని వారు అభినందించారు.

TIMES OF VARTHA (20-09-2025)_times of varha main (13-2).qxd 9/20/2025 9:27 AM Page 5



# "గురువుల పట్ల కృతజ్ఞత గౌరవం వ్యక్తపరిచే మహోత్సవమే గురుపూజోత్సవం"

**తల్లిదండ్రుల తర్వాత జ్ఞానం పంచే గురువులు అత్యున్నత స్థానం కలిగిన వారు**

**పండిత్ జోహార్ లాల్ నెహ్రూ వేసిన బీజం తోనే అత్యున్నత విశ్వవిద్యాలయాలు**

**ప్రస్తుత చదువులతో విద్యార్థులకు మెంటల్ స్ట్రైన్ తప్ప ఫిజికల్ స్ట్రైన్ లేదు**

**పిల్లలు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలి**

**క్రీడల పై దృష్టి సారించేలా వారిని ప్రోత్సహించాలి**

**ట్రస్మా గురుపూజోత్సవంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



చిన్ననాటి నుంచి విద్యాబుద్ధులు, ఓనమాలు నేర్పించిన గురువుల పట్ల కృతజ్ఞత, గౌరవం వ్యక్తపరిచే మహోత్సవమే గురుపూజోత్సవం అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ శివారులోని బృందావన్ గార్డెన్స్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో గురుపూజోత్సవం సందర్భంగా టీచర్స్ డే సెలబ్రేషన్స్, బెస్ట్ టీచర్ అవార్డ్స్ %-% 2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.భారతీయ సంస్కృతిలో గురువులకున్న ప్రాధాన్యతను ఉటంకిస్తూ, తల్లిదండ్రుల తరువాత గురువులే విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దే మహోన్నత శిల్పులు అన్నారు. జ్ఞానం మాత్రమే కాకుండా విలువలు,నీతి,క్రమశిక్షణ,మానవత్వం గురువుల ద్వారానే విద్యార్థులు నేర్చుకుంటారని గుర్తు చేశారు. చరిత్రలో చాణక్య మార్గదర్శకత్వంతో చంద్రగుప్తుడు మహారాజుగా ఎదిగిన ఉదాహరణను ప్రస్తావించారు. గురువు చూపే మార్గదర్శకతే శిష్యుని సద్గుణవంతుడిగా, సమాజానికి ఉపయోగపడే పౌరుడిగా తీర్చిదిద్దుతుందని మహేష్ గౌడ్ అన్నారు. గత పదేళ్ల పాలనలో విజన్ లేకపోవడం వల్లే రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని విమర్శించారు. దీని ఫలితంగా రూ. 7.5 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రం దెబ్బతిన్నదని తెలిపారు. అయితే టీచర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, హెల్త్ కార్డు అమలు, స్కిల్ యూనివర్సిటీలు, ఇంజనీరింగ్, అగ్రికల్చర్ కళాశాలలు వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టుతానని చెప్పారు. సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర అపారమని ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు. అదే సమయంలో విద్యార్థులు చెడు వ్యసనాల నుంచి దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టి సారించాలని తల్లిదండ్రులకు సూచించారు. జిల్లా అభివృద్ధి, విద్యా ప్రగతికి నా వంతు కృషి కొనసాగుతుందని మహేష్ కుమార్ గౌడ్ సభా ముఖంగా తెలిపారు. విశిష్ట అతిథులుగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆర్మూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్, ట్రస్మా అసోసియేషన్ సేపూరు జయసింహ గౌడ్, కాకతీయ విద్యాసంస్థల చైర్మన్ చెరుకూరి రజినీకాంత్, కాంగ్రెస్ నాయకులు, వివిధ పాఠశాలల యాజమాన్యం,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందూర్ లో ముందస్తు బతుకమ్మ,దసరా సంబరాలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని రకాస్ పేట్ లో గల ఇందూర్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ, దసరా సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి,ఆట పాటలతో వేడుకలను ఆనందోత్సాహాల నడుమ జరుపు కొన్నారు. విద్యార్థులు అమ్మవారి వేషధారణలో నృత్యాలతో అలరించారు. మహిళా అధ్యాపకులు కూడా విద్యార్థినీలతో కలిసి బతుకమ్మ చుట్టూ కోలాటాలు ఆడుతూ,పాటలు పాడుతూ సందడిచేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సుదా రాణి మాట్లాడుతూ..తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను భావితరాల విద్యార్థులు సైతం కొనసాగే విధంగా బతుకమ్మ,దసరా పండుగల విశిష్టతను వివరించారు. విద్యార్థులకు చదువుతోపాటు సమాజం పట్ల అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశం అన్నారు.తమ పాఠశాలలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లుగానే ఈ సంవత్సరం కూడా ముందస్తు బతుకమ్మ ,దసరా సంబరాలను నిర్వహించినట్లు ఆమె తెలిపారు. విద్యార్థినీల, అధ్యాపకుల బతుకమ్మ ఆటలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, ఇందూర్ విద్యా సంస్థల అధినేత కొడాలి కిషోర్, బోధన్ ప్రైవేట్ విద్యా సంస్థల అధ్యక్షులు హరికృష్ణ ,లయన్ వై శ్రీనివాసరావు,పాఠశాల ఉపాధ్యాయి నిలు ,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## దాడులు చేస్తున్న వీడీసీలపై చర్యలు తీసుకోవాలి...




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

చలో తాల్లా రాంపూర్ గౌడ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బోధన్ పట్టణానికి చెందిన గౌడ నాయకులను శుక్రవారం ముందస్తు అరెస్ట్ చేశారు..ఈ సందర్భంగా నాయకులు రవిశంకర్ గౌడ్ మాట్లాడుతూ ఆర్మూర్ నియోజక వర్గంలో ఏర్గట్ల మండలం తాల్లా రాంపూర్ గ్రామంలో గౌడ కులస్తుల పైన గత మూడు రోజుల క్రితం భౌతిక దాడుల చేసిన వీడిసి కి చెందిన అగ్రకులాల వారి పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి గౌడ కుటుంబాలకు న్యాయం చెయ్యాలని కోరారు.గతంలో కూడా గ్రామాల్లో మహిళలు రామాలయం వెళ్తే వీడిసి లు గ్రామ బహిష్కరణ చేసి మానసికంగా వేధించారని గుర్తు చేశారు.గౌడ కులస్తుల ఈత వనాలను తగలపెట్టడం,చెట్లను నరికివేయడం గౌడ కులాల వారు కల్లు బట్టిలు నడపాలంటే లక్షల రూపాయలు వీడిసి కి చెల్లించాలని డిమాండ్ చేయడం సరికాదు అన్నారు. చట్ట ప్రకారం దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.అరెస్ట్ అయిన వారిలో తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పిల్లకుంట్ల గంగాధర్ గౌడ్ ఉన్నారు.

## ఇళ్ళు నిర్మించుకున్న వారికి పట్టాలు ఇవ్వాలి...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

ప్రభుత్వ స్థలాలలో ఇండ్లు నిర్మించుకున్న వారికి పట్టాలు మంజూరు చేయాలని బిఆర్ఎస్ నాయకులు శుక్రవారం బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు. బోధన్ పట్టణం లోని గోసంగి బస్తీ రాకాసి పేట్, గాంధీ నగర్ లలో 194జీవో లో భాగంగా గుర్తించిన వారికి పట్టాలు మంజూరు చేయాలన్నారు. 58,59 జీవో లలో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారి పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. బోధన్ మున్సిపల్ పరిధిలోని గుడిసెలు షెడ్లు వేసుకొని దశాబ్దాల కాలంగా నివాసం ఉంటున్న వారికి వినతి పత్రం అందజేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో బిఆర్ ఎస్ నాయకులు పెఠిక రామకృష్ణ, షేక్ మహ్మద్, రవి శంకర్ గౌడ్ కొండం సాయిలు ఉన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఇటీవల మరణించిన ఎలుక తిరుపతి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు, మరియు 50 కేజీల బియ్యం, కావాల్సిన పరికరాలను ఆర్థిక సాయం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇటిక్యాల బాగా రెడ్డి, బైండ్ల పరుశరాములు, ఈశ్వర్ రెడ్డి, తిప్పని ఇస్తారి, మంగలి నర్సింలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మిద్దాం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మిద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు లతో కలిసి పోషణ మాసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అక్టోబర్ 16 వరకు జిల్లాలో నిర్వహించనున్న పోషణ మాసం కార్యక్రమాన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో ప్రతిరోజు నిర్వహిస్తున్న కార్యక్రమాలను పర్యవేక్షించాలని, విద్యాశాఖ ఆధ్వర్యంలో కిశోర బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టిక ఆహారం పై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భిణులు తమ వివరాలు నమోదు చేసుకుని, సమయానుసారంగా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించుకునేలా అవగాహన కల్పించడంతో పాటు వారి ఇండ్లలోని మగవారికి పాటించవలసిన జాగ్రత్తలను వివరించాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గర్భిణులకు అవసరమైన వైద్య పరీక్షలను సకాలంలో అందించాలని తెలిపారు. సూపర్ వైజర్లుతమ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అంగన్వాడీ టీచర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వామ్యం చేయాలని, మూత్రశాలలు లేని అంగన్వాడి కేంద్రాలను గుర్తించి ఉపాధి హామీ పథకం క్రింద ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పోషణ మాసం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించి, పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉప వైద్యాధికారి సుధాకర్, సిడిపిఓ విజయ, రజిత, పోషణ్ అభియాన్ జిల్లా సమన్వయకర్త సౌజన్య, జిల్లా ప్రాజెక్టు సహాయకులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ సిఎండిగా సింగరేణి సిఎండి బలరాం

**దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ సీఎండీ గా అవార్డు**

**ప్రతిష్టాత్మక ఏసియా పసిఫిక్ హెచ్ఆర్ఎం కాంగ్రెస్ వారిచే పురస్కారం ప్రదానం**




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి సంస్థను అభివృద్ధి పథంలో నడుపుతూ, గత ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో పాటు వివిధ వ్యాపార విస్తరణ చర్యలతో సంస్థకు గట్టి ఆర్థిక పునాదులు వేసిన సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ కు మరో ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ సంస్థల నాయకుల కేటగిరీలో అత్యుత్తమ సీఎండీ గా గుర్తిస్తూ, ప్రతిష్టాత్మక ఏసియా పసిఫిక్ హెచ్ఆర్ఎం కాంగ్రెస్ వారు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఏసియా పసిఫిక్ హెచ్ఆర్ ఎం కాంగ్రెస్ వారు గురువారం సాయంత్రం బెంగళూరులో నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో ఆయనను ఈ అవార్డుతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఈస్టర్న్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ఇన్ మేనేజ్మెంట్ (కోల్ కతా) చైర్మన్, డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్పి బెనర్జీ, అడ్వాంటెజ్ గ్రూప్ వ్యవస్థాపకురాలు స్మితి భట్ దియోరా లు సిఎండి ఎన్ శ్రీధర్ కు ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వక్తులు మాట్లాడుతూ, సింగరేణి సీఎండీ బలరామ్ సంస్థ ఆర్థిక వ్యవహారాలలో ఫైనాన్షియల్ ఇంజినీరింగ్ ప్రక్రియ చేపట్టి, సంస్థకు బలమైన ఆర్థిక పునాది వేశారని తెలిపారు. ముఖ్యంగా సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రమైన ఒడిశాలో నైనీ బొగ్గు బ్లాకును ప్రారంభించడంలో కీలకపాత్ర పోషించారని, వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశించడం కోసం రెండు ఏజెన్సీలను ఏర్పాటు చేసుకొని, అధ్యయనం జరుపుతున్నారు. కర్ణాటక రాష్ట్రంలో బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ ను సైతం దక్కించుకోవడం విశేషమని తెలిపారు. రాజస్థాన్ లో సోలార్, థర్మల్ ప్లాంట్ల ఏర్పాటుకు ఒప్పందం చేసుకోవడంలో ప్రత్యేక చొరవ చూపారన్నారు.ముఖ్యంగా కార్మిక సంక్షేమ కార్యక్రమాలు, సమీప గ్రామాల్లో సామాజిక బాధ్యత కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలు చేయడాన్ని నిర్వాహకులు ప్రత్యేకంగా ప్రశంసించారు. అదే సమయంలో కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా కార్మికులందరికీ కోటి రూపాయల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించడాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. సంస్థ వ్యాపార విస్తరణలోనే కాకుండా పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్వయంగా 20 వేలకు పైగా మొక్కలు నాటడాన్ని కొనియాడారు. గత ఏడాది కాలంగా చేపట్టిన విస్తృత అభివృద్ధి, సంక్షేమ, సీఎస్ఆర్ కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు బహూకరించినట్లు నిర్వాహకులు తెలిపారు.హర్షం వ్యక్తం చేసిన సింగరేణి సీఎండి బలరాం తనకు ప్రతిష్టాత్మక అవార్డు రావడంపై సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ హర్షం వ్యక్తం చేశారు. ఇది సింగరేణి కార్మికులు, అధికారుల సమష్టి కృషికి దక్కిన గుర్తింపు అని తెలిపారు. రానున్న రోజుల్లో సింగరేణిని విశ్వవ్యాప్తం చేయడానికి ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని కోరారు.

## ఇంటిగ్రేటెడ్ పాఠశాల బాధ్యత మహేష్ కుమార్ గౌడ్ తీసుకోవాలి

**విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడంలో**

**గురువు నిరంతరం కృషి చేస్తూనే ఉంటాడు**

**విద్యాతోపాటు వినయవిధేయతలు,**

**హిందూ ధర్మ సంస్కృతి సంప్రదాయాలను నేర్పించాలి**

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను తీసుకొచ్చే విషయంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ బాధ్యత తీసుకోవాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నిజామాబాద్ ట్రస్మా అసోసియేషన్ ఆధ్వర్యంలో బృందావన్ గార్డెన్లో నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు అర్బన్ నియోజకవర్గనికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేయాలనీ ముఖ్య మంత్రికి పలు సార్లు విన్నవించినట్లు గుర్తు చేశారు. నియోజకవర్గనికి రావలిసిన ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేసే బాధ్యత పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. గురుబ్రహ్మ గురుర్విష్ణు గురుదేవో మహేశ్వర అంటు గురువుకు ఒక ప్రత్యేక స్థానం కల్పించడం జరిగిందన్నారు. విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించడంలో గురువు నిరంతరం కృషి చేస్తూనే ఉంటాడు అని అన్నారు. విద్యార్థులకు విద్యాతోపాటు వినయం, విధేయతలు, హిందూ ధర్మ సంస్కృతి సంప్రదాయాలను నేర్పించాలని ఉపాధ్యా యులకు సూచించారు. మార్కులు, ర్యాంకుల కోసం పోటీ మాత్రమే కాకుండా సమాజంపై అవగాహన పెంపొందించడంతో పాటు దేశానికి ఉపయోగపడేవిందంగా విద్యార్థులను నిర్మాణం చేయాలనీ పిలుపునిచ్చారు. విద్యార్థుల తల్లి తండ్రులు పిల్లలను సెల్ ఫోన్ కు దూరంగా ఉంచాలని సూచించారు. పిల్లలకు మంచి బుద్ది జ్ఞానం అందించే దిశగా వారికీ మహాభారతం, భారత రాజ్యాంగం వంటి పవిత్ర గ్రంధాలను చదవడం అలవాటు చేయాలన్నారు. అనంతరం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు.


since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
20-09-2025



# మహిళా సాధికారతకు పెద్దపీట

**దుర్గాబాయ్ మహిళా ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క..**

**మహిళలకు ఉచిత నైపుణ్య శిక్షణ తోపాటు వారి వ్యాపారాలకు వడ్డీ లేని రుణాలు..**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దుర్గాబాయ్ మహిళా శిశువికాస కేంద్రం మహిళా ప్రాంగణంలో మహిళా ట్రైనింగ్ సెంటర్ లో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దానసరి అనసూయ సీతక్క, తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, మహిళా సంక్షేమ శాఖ సెక్రటరీ సీతారామచంద్రన్, ఉమెన్ కార్పొరేషన్ ఎండి చంద్రకాంత్ రెడ్డి , కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పాల్గొని ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ "మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉన్న ఐటి కంపెనీల సిఎస్ఆర్ నిధులను మహిళా శిక్షణ కార్యక్రమాలకు వినియోగించేలా చర్యలు తీసుకుంటాం. అలాగే, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాంలు కుట్టే అవకాశాన్ని దుర్గాబాయ్ మహిళ శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణానికి అప్పగిస్తాం" అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. లైట్ హౌస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ ట్రైనింగ్ సెంటర్‌లో గృహిణుల కోసం కంప్యూటర్ కోర్సులు, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, కుట్టుమిషన్, ఉపాధి కల్పన తరగతులు వంటి పలు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అని ఈ చక్కటి సదవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని, మహిళల ఆత్మ విశ్వాసం పెంపోందించేలా మోటారు డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం మొదలుపెట్టడం ఒక శుభపరిణామం అని, మహిళ సాధికారికతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మహిళలు ఆర్థిక స్వాలంబన పొందలని, ఆర్థిక ,సామాజికంగా ముందుండలని, తమ స్వంత కాళ్ల పై నిలబడి పది మందికి ఉపయోగపడేల మహిళలు అన్ని రంగాలలో ముందుండలని పి ఏ సి చైర్మన్ గాంధీ ఆకాంక్షించారు. ఏం ఓ డబ్ల్యూ ఓ సంస్థ ఆధ్వర్యంలో టు వీలర్, త్రీ వీలర్ డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "ప్రతి మహిళ మహారాణి కావాలంటే ఆర్థిక స్వావలంబన అవసరం. చేతిలో డబ్బు ఉన్నప్పుడే మహిళలకు స్వేచ్ఛ, గౌరవం లభిస్తుంది. కుటుంబాభివృద్ధి, పిల్లలకు మంచి విద్య అందించాలంటే మహిళలు ఆర్థికంగా బలపడాలి" అన్నారు. కూకట్ పల్లి మహిళా ప్రాంగణంలో ఉచిత శిక్షణతో పాటు రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని, మహిళలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళల గ్రీన్ ఆటోలను జెండా ఊపి ప్రారంభించిన ఆమె, టు వీలర్, త్రీ వీలర్ ట్రైనింగ్ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. శిక్షణ పూర్తయ్యాక వడ్డీ లేని రుణాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఆర్టీసీ సేవల నిర్వహణ వంటి అవకాశాలను కల్పిస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఉచిత శిక్షణ సౌకర్యాలు అందిస్తున్నందుకు ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## "డాక్టర్ దీక్షిత మన కాలేజీకే గర్వకారణం"

**మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణమోహన్**

**స్టేట్ లెవెల్ లో 27వ ర్యాంకు, నేషనల్ లెవెల్ లో 558వ ర్యాంకు సాధించిన డాక్టర్ దీక్షితకు సన్మానం**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నీట్ పీజీ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 27వ ర్యాంకు, జాతీయ స్థాయిలో 558వ ర్యాంకు సాధించిన డాక్టర్ దీక్షితను గౌరవిస్తూ నిజామాబాద్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమోహన్, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ నాగమోహన్, డాక్టర్ జలగం తిరుపతి రావు, డాక్టర్ కిషోర్ కుమార్, ఆఫీస్ సూపరింటెండెంట్ నాగరాజు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ డాక్టర్ దీక్షిత మన కాలేజీకి గర్వ కారణం అన్నారు. ఆమె విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, అధ్యాపకుల మార్గదర్శకత, స్వీయ కృషి కారణమయ్యాయని అన్నారు. ఆమె విజయం మిగతా విధ్యార్థులకు స్ఫూర్తి దాయకం కావాలని కోరుకుంటున్నాను. అలాగే ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఉద్దేశించి మాట్లా డుతూ ప్రణాళికాబద్ధమైన చదువు, క్రమశిక్షణ, సమయపాలనతో నీట్ పీజీ పరీక్షలో విజ యాన్ని సాధించవచ్చని సూచించారు.

## "వినయవిధేయతకు మారుపేరుగా ఉన్న మాణిక్ భవన్‌కు ప్రత్యేక గుర్తింపు తేవాలి"

**చాయ్ అమ్ముకునే వ్యక్తి ప్రధానిగా ఎదిగి దేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న మోదీని ఆదర్శంగా తీసుకోవాలి**

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

వినయం, విధేయత, విద్యకు మారుపేరుగా ప్రఖ్యాతలు కలిగిన మాణిక్ భవన్ పాఠశాలకు రాష్ట్రస్థాయిలోనే ప్రత్యేక గుర్తింపు తేవాలని, ఈ పాఠశాల అభివృద్ధి కోసం తనవంతు సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పుట్టినరోజు సందర్భంగా సేవా పక్షంలో భాగంగా భారతీయ జనతా పార్టీ మండల ప్రధానకార్యదర్శి తెరల శ్రీధర్ గుప్తా మాణిక్ భవన్ పాఠశాలలో నిర్వహించిన పుస్తకాల పంపిణి కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు చాయ్ అమ్ముకునే స్థాయి నుంచి దేశప్రధానిగా ఎదిగి భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న మోదీని భావి తరాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆడబిడ్డ పుట్టిననాటి నుంచి విద్య, వైద్యం, పెళ్లి చేసుకునే వరకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. అందులో భాగంగా బేటీ బచావో బేటీ పడవో, సుకన్య సమృద్ధి యోజన, పోషణ మహా వంటి పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు. అగ్రవర్ణ పేద విద్యార్థుల కోసం ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ 10% తీసుకొచ్చి విద్య, ఉపాధిలో అవకాశాలు కల్పించడం చరిత్రత్మక నిర్ణయం అన్నారు. అగ్రవర్ణ పేద కుటుంబాలు అన్ని బిజెపి ప్రభుత్వానికి రుణపడి ఉన్నారని తెలిపారు. మాణిక్ భవన్ పాఠశాలను రాష్ట్రంలో ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తాని అన్నారు. విద్యార్థులకు మౌలిక సౌక ర్యాలతో పాటు అన్ని వసతుల ఏర్పాటుకు సహకరిస్తానని తెలిపారు. వినయం, విధే యత, విద్యకు మారుపేరుగా ప్రఖ్యాతలు కలిగిన మాణిక్ భవన్ పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తేవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం 800 నోట్ పుస్తకాలు, పెన్నులను విద్యార్థులకు ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య పట్టణ సంఘం అధ్యక్షుడు ధన్ పాల్ శ్రీనివాస్, మాణిక్ భవన్ పాఠశాల అధ్యక్షుడు ఇంగు శివ ప్రసాద్, పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి ఇల్లందుల ప్రభాకర్, క్యాషియర్ గాలి నాగరాజు, ఆర్య వైశ్య సంఘ సభ్యులు మాణిక్ భవన్ పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా స్థాయి ఎఫ్ ఎల్ ఎన్ - టి ఎల్ ఎం మేళా

**రాష్ట్రస్థాయికి ఎంపికైన ఎనిమిది ప్రదర్శనలు**

**సర్టిఫికెట్, మొమెంటో తో సత్కరించిన**

**అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఈఓ అశోక్**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ విద్యావిభాగం

జిల్లాస్థాయి ఎఫ్ ఎల్ ఎన్, టి ఎల్ ఎం మేళ నగరంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఇటీవల నిర్వహించిన మండల స్థాయిలో ఎంపికై జిల్లా స్థాయికి వచ్చిన 330 టిఎల్ఎం లను విషయ నిపుణులైన ఎంఈఓ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జూరి కమిటీ పరిశీలించి విజేతలను నిర్ణయించారు. ఒక్కొక్క టిఎల్ఎం పాఠశాల స్థాయిలో ఏ విధంగా విద్యార్థులకు అమలు పరుస్తారో వాటి ద్వారా పిల్లల సామర్థ్యాలను ఏ విధంగా అభివృద్ధి పరుస్తారో ఉపాధ్యాయులతో చర్చించి సంతృప్తిని వ్యక్తపరచారు. అదేవిధంగా ఈ కృత్యాలను పాఠశాల స్థాయిలో అమలుపరిచి ప్రతి విద్యార్థి చదవడం, రాయడంలో ముందంజలో ఉండేటట్టు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి కిరణ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి బాలకృష్ణ సంయుక్తంగా మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో అభ్యసన బోధనలో టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ ఉపయోగించి విద్యార్థులలో సబ్జెక్టుకు సంబంధించిన సామర్థ్యాలను, అలాగే అభ్యసన ఫలితాలు రాబట్టే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని అన్నారు. ప్రదర్శించిన కృత్యాల ద్వారా పిల్లలలో సామర్థ్యాలను సాధించడానికి సులువుగా ఉపయోగపడతాయని, కావున వీటిని తరగతి బోధనలో ఉపయోగించుకోవాలని సూచించారు. జిల్లాస్థాయి మేళాలో 330 ప్రదర్శనలు ప్రదర్శించగా అందులో నుంచి ఎనిమిదింటిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్ లు అందజేశారు. సర్టిఫికెట్, మెమెంటోతో సత్కరించి రాష్ట్ర స్థాయిలో జిల్లాకు మంచి పేరు తెచ్చిపెట్టేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు నారాయణ గౌడ్, సేవాలా, సాయరెడ్డితో పాటు పాఠశాల కరెస్పాండెంట్ మోటూరి సందీప్, ప్రణయ్, సీఎంఓ శ్రీనివాస్ రావు, ఆర్గనైజయింగ్ కమిటీ సభ్యులు జె. శంకర్, సురేష్, గంగకిషన్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**పసునూరు ఆదర్శ పాఠశాల లో ఫ్రెషర్స్ డే**

టైమ్స్ అఫ్ వార్త, నాగారం

నాగారం మండల పరిధిలోని పసునూరు ఆదర్శ పాఠశాల లో శుక్రవారం ప్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ద్వితీయ సంవత్సర విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలికారు. ముఖ్యఅతిథులుగా ఎంఈఓ ప్రభాకర్ , ఎస్సై అవిలయ్య హాజరై విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు, బాగా చదివి తల్లిదండ్రులకు, కాలేజీకి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. గత సంవత్సరం స్టేట్ ర్యాంకు అభినందనీయం. ఈ సంవత్సరం మంచి ఫలితాలు తీసుకురావాలని కోరారు . ఫ్రెషర్స్ డే లో విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బాలరాజు అధ్యాపకులు రవి సోమసుందర్, లింగరాజు కృష్ణ నాగరాజు, వీరన్న ,అశోక్ ,నరేష్ లింగయ్య, మహేష్ ,సాధన రాధా ,సుమారాణి, విజయలక్ష్మి తిరుమల , విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జిల్లా స్థాయి కబడ్డీ సన్నద్ధ శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల కోసం నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్నద్ధ శిబిరం విజయవంతంగా కొనసాగుతోంది. నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముప్కాల్ మండల కేంద్రంలోని భుదేవ్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 18 నుంచి 24 వరకు అండర్ – 16 బాలబాలికల కబడ్డీ క్రీడాకారులకు జిల్లా అధ్యక్షుడు అంధ్యాల లింగయ్య, ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి గంగాధర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. శిక్షణ తరగతుల్లో ఎంపికైన క్రీడాకారులు నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండల కేంద్రంలో ఈ నెల 25 నుంచి 28 వరకు జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో నిజామాబాద్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఛైర్మన్ సాగర్ రెడ్డి, కొమ్ముల నర్సయ్య, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ ఛైర్మన్ నునుగొండ అంజయ్య, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సిద్ద రమేష్, పీడీ రాజ్ కుమార్, ప్రసాద్, శ్రీను, కనకయ్య, ఏలేటి రాజేశ్వర్, దినేష్, ముస్కు శ్రీను, బాల్ రాజు, బీమేష్, సాయిలు, భూపతి, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల తర్వాత సమాజంలో గౌరవించబడేది ఉపాధ్యాయుడు

**వ్యక్తిత్వ వికాసం కలిగేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే**

**నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి**




టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ రూరల్




సమాజంలో అన్ని దానాలకన్నా విద్యా దానం అత్యున్నతమని, తల్లిదండ్రుల తర్వాత సమాజంలో గౌరవించబడేది ఉపాధ్యాయుడు అని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. డిచ్ పల్లి మండలంలోని ధర్మారం (బి) శివారులో నిజామాబాద్ జిల్లా ట్రస్మా అసోసియేషన్ ఆధ్వర్యంలో బృందావన్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన గురు పూజోత్సవం సందర్భంగా జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల కార్యక్రమంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని తర్వాత తల్లిదండ్రులు, ఆ తర్వాత సమాజంలో గురువులను పూజిస్తారని, భావి భారత పౌరులను తీర్చిదిద్దే నిర్మాతలు ఉపాధ్యాయులేనని, భూదానం, గో దానం, అన్నదానం చేసినా అన్నిటికన్నా గొప్పది విద్యాదానం అని పేర్కొన్నారు. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బీద, బడుగు వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యాశాఖకు 22 వేల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించిందని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులు వందల సంఖ్యలో చదువుతున్నారని, తల్లిదండ్రులు ఎంతో ఆశతో పంపిస్తున్నారని, మార్కులు %-% ర్యాంకులు మాత్రమే కాకుండా మంచి వ్యక్తిత్వ వికాసం కలిగేలా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల బాధ్యత అని అన్నారు. తరగతి గదుల్లో ప్రతిభావంతులతో పాటు బుద్ధి మాంద్యం కలిగిన విద్యార్థులు కూడా ఉంటారని, వారిని సమూహ చర్చల ద్వారా ప్రోత్సహించి తెలివితేటలు పెంచేలా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్, ఏఎంసీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, ఆర్మూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ వినయ్ కుమార్ రెడ్డి, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ఎస్. జయసింహ గౌడ్, కాకతీయ విద్యా సంస్థల చైర్మన్ చెరుకూరి రజినీకాంత్, ప్రైవేట్ విద్యా సంస్థల యజమానులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఇంజనీర్ గా పని చేయడం జీవితంలో దక్కిన అదృష్టంగా భావిస్తున్నా



## నీటి పారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ రామారావును లయన్స్ క్లబ్ ఆఫ్ పోర్ట్ సిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఉద్యోగరీత్యా ఇంజనీర్ గా పని చేయడం జీవితంలో తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నానని నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ రామారావు అన్నారు. నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) రామారావును లయన్స్ క్లబ్ ఆఫ్ ఫోర్ట్ సిటీ నిజామాబాద్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఇంజనీర్స్ డే ను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మగుట్టలోగల ఎస్ఈ కార్యాలయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఫోర్ట్ సిటీ నిజామాబాద్ ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఎస్ఈ రామారావు మాట్లాడుతూ... నిర్మాణ కట్టడాలు కాస్తా వారసత్వ సంపదలుగా, కళాఖండాలుగా మారయంటే అందులో ఇంజనీర్ల వృత్తి నైపుణ్యం, ప్రతిభ పాటవాలు ఉన్నాయని కితాబు ఇచ్చారు. ఇంజనీర్లుగా పని చేయడం, జీవితంలో తమకు దక్కిన అదృష్టంగా భావిస్తామన్నారు. టీఎన్జీఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం మాట్లాడుతూ.. ఇంజనీర్ల కృషితోనే నీటిపారుదల రంగం అభివృద్ధి చెంది, రైతాంగానికి మేలు చేకూరుతుందని చెప్పారు. ఎన్నో గొప్ప కట్టడాలు కట్టిన చరిత్రకారులు ఇంజనీర్లని కొనియాడారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఫోర్ట్ సిటీ నిజామాబాద్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ.. ఇంజనీర్ల దూర దృష్టి నిర్మాణాల వల్లనే, సమాజానికి మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శాఖ డిప్యూటీ ఎస్ఈ శ్రీనివాస్, క్వాలిటీ కంట్రోల్ ఈఈ ఖీమ్యా నాయక్, డీఈఈ పావని, ఏఈఈలు పూజిత నంద, జయప్రద, శ్రావణి, రాజ్యలక్ష్మి, సాయినాథ్, టీఎన్జీఓ రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కెంపుల నాగరాజు, లయన్స్ క్లబ్ ఆఫ్ ఫోర్ట్ సిటీ నిజామాబాద్ అధ్యక్షుడు అట్లూరి ఠాగూర్, ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా పోటీలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఈనెల 21న అంతర్జాతీయ శాంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు స్థానిక సెయింట్ జేవియర్స్ హై స్కూల్ లో రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజాంబాద్ అధ్యక్షుడు పాకాల నరసింహారావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పోటీలో విజేతలుగా 8, 9, 10 తరగతుల కేటగిరీలో జి. దీక్షిత అనే విద్యార్థినికి మొదటి బహుమతి,6, 7 తరగతుల కేటగిరీలో టీ. దీక్షిత మొదటి బహుమతి గెలుపొందిందని క్లబ్ ప్రెసిడెంట్ పాకాల నరసింహారావు తెలియజేశారు.బహుమతి గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ గంజి రమేష్, పాస్ట్ ప్రెసిడెంట్ సూర్య ప్రకాష్, పాస్ట్ సెక్రెటరీ బంగారు వీరబ్రహ్మం, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, కల్తీ కల్లు, మత్తు పానీయాలను నియంత్రించాలి

## బాధ్యులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

## పిఓడబ్ల్యు, పివైఎల్, పిడిఎస్యు సంఘాల డిమాండ్,

## అదనపు కలెక్టర్ కు వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్, కల్తీ కళ్ళును, మత్తు పానీయాలను నియంత్రించాలని, ఉత్పత్తులను నిషేధించాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్యు, పివైఎల్, పిఓడబ్ల్యు సంఘాల ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శులు కే. సంధ్యారాణి, డి. నవీన్ కుమార్, డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా పట్టణాల్లో, గ్రామీణ ప్రాంతాలలో కూడా డ్రగ్స్ విచ్చలవిడిగా దొరకడం బాధాకరమన్నారు. విద్యార్థులు యువత ప్రజలు డ్రగ్స్ కల్తీకల్లు మత్తు పానీయాలు అలవాటు పడి అవి లేకుంటే మానసికంగా పిచ్చోళ్ళు అవుతున్నా సందర్భాలు జిల్లాలో ఉన్నాయన్నారు. అటువంటి సంఘటనలను ద్వారనైన జిల్లా అధికారులు ఉత్పత్తి కేంద్రాలపై దాడులు జరపకుండా కల్తీకలను నివారించకుండా విచ్చలవిడిగా హల్లు డిపోలను పర్మిషన్ ఇవ్వడం కోట్ల రూపాయలు దండుకుంటూ అటు ప్రజలను నాశనం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. త్రాగడానికి తాగునీరు లేకున్నా మద్యం ఏరులై పారుతుందనీ, ప్రజలను మత్తులో ఉంచే విధంగా జిల్లా అధికారులు పాలకులు యదేచ్ఛగా బెల్టు షాపులకు పర్మిషన్ ఇవ్వడం ప్రతి సంవత్సరము బెల్టు షాపుల సంఖ్య పెరగడం, ప్రజలు మానసికంగా శారీరకంగా ఎదగనీయకుండా జీవచ్ఛవాలుగా చేయడం దుర్మార్గమన్నారు. చెప్పేది ఒకటి చేసేది ఒకటే అనే చందంగా పాలకవర్గ నాయకులు జిల్లా అధికారులు కల్తీకల్లు మాఫియా పై మద్యం మాఫియా పై డ్రగ్స్ మాఫియా పై ఎందుకు కఠిన చర్యలు చేపడతలేరని, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని వీడనాడాలని డిమాండ్ చేశారు. తల్లితండ్రులు కూడా తమ పిల్లలు మద్యం, డ్రగ్స్ కు దూరంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా, పి వో డబ్ల్యూ జిల్లా నాయకులు అమూల్య కీర్తన, పి డి ఎస్ యు జిల్లా నాయకులు సృజన్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నిజామాబాద్ నగర అభివృద్ధి కమిటీ సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగర అభివృద్ధి కమిటీ (రిజిస్టర్డ్) ముఖ్యుల సమావేశం ఈనెల 20న శనివారం ఉదయం 10:30 గంటలకు పెన్షనర్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ భవన్ ఇన్కమ్ టాక్స్ ఆఫీసు ఎదురుగా జిల్లా పరిషత్ దగ్గర సుభాష్ నగర్ నిజామాబాద్లో ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం. శ్రీనివాస్ రాష్ట్ర నాయకుడు తెలంగాణ అర్బన్ డెవలప్మెంట్ ఫోరం హాజరవుతున్నారన్నారు. తప్పక హాజరై మీ సూచనలు, సలహాలు, సంఘ పునః నిర్మాణం కొరకు సహకరించవలసిందిగా కోరారు. నగరంలో ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా ట్రాఫిక్, పార్కింగ్ సౌకర్యాలు, రోడ్ల నిర్మాణం, ఫుట్ పాత్ లు, డ్రైనేజ్, పార్కుల అభివృద్ధి, వివిధ సంస్థలు, వ్యాపార వర్గాలు చెల్లించాల్సిన టాక్స్ లు వసూలు, మాస్టర్ ప్లాన్ రూపొందించటం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, తదితర అంశాలపై ఒక ప్రణాళికను తయారుచేసి దానిని ఆమోదింప చేసుకుని భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. సామాజిక, ప్రజాసేవలో నిమగ్నమై పనిచేస్తున్న మీరు, రిటైర్డ్ ఉద్యోగులు ఈ సమావేశం కు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# "భారత స్వదేశీ వినియోగదారుల చైతన్యం" పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే ధన్పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ లోని ఇంధూర్ వినియోగదారుల సంక్షేమ సమితి అద్వర్యంలో జరిగిన "భారత స్వదేశీ వినియోగదారుల చైతన్యం" కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యుడు ధన్ పాల్ సూర్య నారాయణ పాల్గొని స్వదేశీ వస్తు వినియోగం ఆవశ్యకతకు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా కొనసాగుతున్న స్వదేశీ కార్యక్రమంలో భాగంగా ఇంధూర్ వినియోగదారుల సంక్షేమ సమితి నిజామాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా స్వదేశీ వినియోగదారుల చైతన్య కార్యక్రమాలు ప్రారంభించడం హర్షణీయమని అన్నారు. భారత దేశంలో తయారయ్యే వస్తువులను మనం తప్పనిసరిగా వాడాలని, అలాగే భారత దేశంలో పెట్టుబడి దారులు ఎవరైనా ఆయా వస్తువుల తయారీ వెనుక మనమే ఉండాలని, మేడ్ ఇన్ ఇండియా లక్ష్యాలను సఫలీకృతం చేయాలని శాసన సభ్యులు ధన్ పాల్ సూర్య నారాయణ తెలిపారు. వినియోగదారుల సంఘాల ప్రతినిధులు స్వదేశీ ఉద్యమాన్ని పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, అనారోగ్యాలకు కారణమవుతున్న కూల్ డ్రింక్స్, పిజ్జా, బర్గర్ లాంటి జంక్ ఫుడ్స్ బహిష్కరించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇంధూర్ వినియోగదారుల సంక్షేమ సమితి అధ్యక్ష కార్యదర్శులు పెందోట అనిల్ కుమార్, సందు ప్రవీణ్ లు మాట్లాడుతూ, దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సమన్వయ సమితి ఆధ్వర్యంలో "భారత్ స్వదేశీ వినియోగదారుల ఉద్యమం అక్టోబర్ 7న బెంగళూరులో ప్రారంభం జరిగిందని, ఈ క్రమంలో నిజామాబాద్ జిల్లాల్లో మొదటి ఫేజ్ ఈట్ రైట్ ఫుడ్ ప్రారంభించడం జరిగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాట్ కో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాయావర్ రాజేశ్వర్, దక్షిణది రాష్టాల వినియోగదారుల సమన్వయ సమితి ఉపాధ్యక్షుడు తంగణపల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు పెందోట అనిల్, ప్రధానకార్యదర్శి సందు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు వర్మ, సంయుక్తకార్యదర్శిలు మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నాకర్, దేవేష్, సదానందం తదితరులు పాల్గున్నారు.

# నిజామాబాద్ మున్సిపాల్ కార్పొరేషన్ ను ప్రక్షాళన చేయాలి

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి నీలం సాయిబాబా



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ మున్సిపాలిటీ అవినీతికి అడ్డగా మారిందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అవినీతికి ఆస్కారం లేకుండా ప్రక్షాళన చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి నీలం సాయిబాబా డిమాండ్ చేశారు.నిజామాబాద్ నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కమిటీ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిజామాబాద్ నగర మున్సిపాలిటీలో అధికారులు ప్రజల పనులు చేయడానికి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, డబ్బులు ఇవ్వకపోతే పనులను పెండింగ్లో పెడుతున్నారని, ఏసీబీ దాడులు జరిగిన అధికారులలో మార్పు రావటం లేదని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిజామాబాద్ మున్సిపాలిటీ ప్రక్షాళన నీ అవినీతికి ఆస్కారం లేకుండా ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగరంలో అనేక డివిజన్లలో రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రోడ్లు విద్యుత్తు, శానిటైజేషన్, వాటర్ ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నగర నాయకులు శివకుమార్, జి. రమేష్, మోహన్, నర్సింగ్ రావు, గోపాల్, రాజు, పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్టియు మండల అధ్యక్షుడిగా అనిల్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

బిక్కనూరు మండల పిఆర్టియు, నూతనకమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అనిల్ కుమార్ , ప్రధాన కార్యదర్శిగా శ్రీపాల్ రెడ్డి నియమితులయ్యారు. పెద్ద మల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న అనిల్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. తనను ఎన్నుకున్నందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం

## పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలి పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు చేపడుతున్న వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, డీసీ గంగాధర్ జి హెచ్ ఏం సి ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రికల్ , పారిశుధ్య విభాగం అధికారులతో కలిసి పరిశీలించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజుల రామరం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని ,ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగినది అని ,దానిలో భాగంగా తీసుకోవాల్సిన చర్యల పై అధికారులు, కార్పొరేటర్ తో కలిసి ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తీ వరకు పాదయాత్ర గా స్వయంగా నడుచుకుంటూ వెళ్లడం జరిగినది అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. 100 ఫీట్ రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ తీసుకోవాల్సిన చర్యల పై చర్చించి, ప్రణాళిక ను రూపొందించి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని , యుద్ధప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, రోడ్డు విభాగిని పనులు నాణ్యత ప్రమాణాలు తో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని , నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, అధికారులను పి ఏ సి చైర్మన్ గాంధీ గఆదేశించడం జరిగినది. ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తి వరకు ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం చర్యలను వెంటనే చేపట్టాలని, అదేవిధంగా రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని.ఎల్లమ్మబండ రోడ్డు లో తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొంది కావున విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని రోడ్డుల విస్తరణ పనులు పై అధికారులకు పలు సూచనలు, సలహాలు తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ గోవర్ధన్ ఏఈ శ్రావణి వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ , టౌన్ ప్లానింగ్ ఏసీపీ జిషన్, టీపీఎస్ మధు, నాయకులు కార్యకర్తలు , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు...

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
20-09-2025


# 'నిరుద్యోగులకు స్కిల్ ట్రైనింగ్'

- విద్యను మధ్యలో ఆపేసిన విద్యార్థులను గుర్తించి మళ్లీ చదువుపై ఆసక్తికనపరిచే విధంగా ప్రోత్సహించండి
- స్వస్తినారి స్వశక్తి పరివార్ ద్వారా మహిళలను హెల్త్ స్కానింగ్ పరీక్షలు చేసుకునే విధంగా ప్రోత్సహించండి
- ప్రభుత్వం చేపట్టిన లోక కళ్యాణ్ మేళాలో గుర్తించిన వారికి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఏర్పాటు చేయండి
- జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి జిల్లా ప్రతినిధి





శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అధ్యక్షతన మెప్మా సిబ్బంది మరియు రిసోర్స్ పర్సన్స్ కు రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. మెప్మా లో జరుగుతున్న బ్యాంకు లింకేజీ, కొత్త సంఘాల ఏర్పాటు, స్ట్రీట్ వండర్స్ సీఐజి గ్రూప్స్, కిశోర బాలికలు మరియు ఎల్డర్ గ్రూప్స్, పిడబ్ల్యుడి గ్రూప్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా అదేవిధంగా బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి లోన్స్ , స్ట్రీట్ వెండర్ లోన్స్ ఇవ్వాలని ఆదేశించారు. స్ట్రీట్ వెండర్ కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన లోక్ కల్యాణ్ మేళా సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 2 వరకు జారుతుంది అందులో లోన్స్ , డిజిటల్ పేమెంట్స్, ఫ్యామిలీ ప్రొఫైల్ చేయాలని ఆదేశించారు. నిరుద్యోగులు 18 సంవత్సరాల నుంచి 29 సంవత్సరాల వరకు ఉన్న మహిళలు మరియు పురుషులను గుర్తించాలని ఆదేశించారు వారికి స్కిల్ ట్రైనింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది. అదేవిధంగా టాస్ (TOSS) ద్వారా చదువు మధ్యలో ఓఆపేసిన వారికి గుర్తించి టాస్ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ అడ్మిషన్స్ తీసుకునేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. స్వస్తి నారి స్వశక్తి పరివార ఈకార్యక్రమంలో మహిళలు హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. బతుకమ్మ చీరల పంపిణీ గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో డీ ఆర్ డి ఓ నాగిరెడ్డి , ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస్, రామలింగం, మెప్మ జిల్లా అధికారి రమేష్ బాబు,మెప్మ సిబ్బంది, రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు....

### 15 రోజులపాటు సేవా కార్యక్రమాలు....

### బిజెపి మండల అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



ప్రధానమంత్రి నరేంద్రమోదీ 75 వ జన్మదినం సందర్భంగా 15 రోజులపాటు (సేవా కార్యక్రమం) సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా ఈరోజు తుంగతుర్తి మండలం బండరామారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో స్వచ్ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు నారాయణదాస్ నాగరాజు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో ఉండి దేశానికి మరిన్ని సేవలు అందించాలని,భారతదేశాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్ దేశం గా ఉండే విదంగా మోడీ అహర్నిశలు పనిచేస్తున్నారు., రాబోయే రోజుల్లో కూడా దేశ ప్రజలు నరేంద్ర మోడీ ప్రభుత్వంమే ఉండాలని కోరుకుంటున్నారు. , దేశంలో ఎ పల్లెకు వెల్లిన పట్టణాలకు వెల్లిన మోడీ అనే నినాదం గట్టిగా వినపడుతుంది అని ప్రజల దీవెనలు మోడీ కఉన్నన్ని రోజులు ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసిన దేశం కోసం దర్మం కోసం పనిచేసే నరేంద్ర మోడీ ని ఏమీ చేయలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు గడ్డం ఉప్పలయ్య, , కార్యక్రమ కన్వీనర్ సత్యనారాయణ , కో కన్వీనర్ లింగస్వామి, వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్,మండల ప్రధాన కార్యదర్శి సంకృ నాయక్, బండరామారం గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్,బీజేవైఎం నాయకులు నరేష్,మధు,ఉపేందర్,నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రెంజల్,ఎడపల్లి,బోధన్ మండలాల్లో విద్యుత్ కోతలు..

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

సబ్‌స్టేషన్లలో నెలవారీ నిర్వహణ పనుల కారణంగా నిజామాబాద్ జిల్లాలోని రెంజల్, ఎడపల్లి, బోధన్ మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏడీఈ ప్రభాకర్ తెలిపారు. ఈ ప్రాంతాల్లోని సబ్‌స్టేషన్లలో మరమ్మత్తుల కోసం విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లురెంజల్ మండలంలోని తాడ్బిలోలి సబ్‌స్టేషన్, ఎడపల్లి మండలంలోని మంగళ్‌పహాడ్ సబ్‌స్టేషన్,బోధన్ మండలంలోని కల్దుర్కి, ఎరాజ్‌పల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని. విద్యుత్ వినియోగదారులు, పరిశ్రమల యజమానులు ఈ పనులకు సహకరించాలని అధికారులు కోరారు. ఈ సమాచారం వినియోగదారులు ముందుగానే తెలుసుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## కూకట్ పల్లి జర్నలిస్ట్‌ల సమక్షంలో బాసురు సాయి జన్మదిన వేడుకలు..




టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం లో న్యూస్ ఎక్స్ ప్రెస్ తెలుగు దిన పత్రిక ఎడిటర్ బాసురు సాయి జన్మదిన వేడుక జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు, జర్నలిస్ట్ తెల్ల హరికృష్ణ, కూకట్ పల్లి నియోజకవర్గంలోని పత్రికా విలేఖర్ల సమక్షంలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు హరికృష్ణ మాట్లాడుతూ.. సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండి, రాసే ప్రతీ అక్షరాన్ని సమాజ శ్రేయస్సు కొరకై పాటు పడుతూ, పెన్ను ను గన్ను గా మలిచి అక్రమార్కుల వెన్నులో వణుకు పుట్టించి పత్రికా రంగంలో తమకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న న్యూస్ ఎక్స్ ప్రెస్ ఎడిటర్ సాయి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్ లు సాక్షి జర్నలిస్ట్ పరమేష్, శ్యామ్ సుందర్, పంతం వెంకటేష్, కుల్ల రాజు, నగేష్, అంజి బాబు, కోటేష్, నాగరాజు, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు..

## ఘనంగా హైదర్ నగర్డివిజన్ బిఆర్ఎస్ నాయకులు సుబ్బరాజు జన్మదిన వేడుకలు..

### శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..



టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని హైదర్ నగర్ డివిజన్లో హెచ్ఎంటి హిల్స్ లో బిఆర్ఎస్ నాయకులు వెంకటసుబ్బారాజు పుట్టినరోజు వేడుకలు పార్టీ కార్యకర్తలతో నాయకులతో కలిసి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హైదర్ నగర్ డివిజన్లో బిఆర్ఎస్ కార్యకర్తలకు నాయకులకు కలిసిమెలిసి ఉంటూ పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొంటారని నాయకుడు సుబ్బరాజు అని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ నాయకులు ఎర్ర బెల్లి సతీష్ రావు, శ్యామల రాజు, సంజీవరెడ్డి, శ్రీనివాసరావు, శ్రీకాంత్, , పెద్ద భాస్కర్,వాళ హరీష్ రావు,రోజా,గోపరాజు శ్రీనివాస్,రాంబాబు రాజు,శివరావు తదితరులు పాల్గొన్నారు...

## ఇందిరమ్మ ఇంటి కోసం రూ.10 వేలు డిమాండ్

- డబ్బులు ఇవ్వలేదని ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేరు తొలగించినట్లు నిర్ధారణ ...
- టోల్ ఫ్రీ ద్వారా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండికి ఫిర్యాదు
- ఇందిరమ్మ కమిటీ సభ్యుడు పాల్వాయి సత్తయ్య పై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు
- తక్షణమే ఇందిరమ్మ కమిటీ నుండి తొలగించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం, పోలుమల్ల గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులుగా పనిచేస్తున్న పాల్వాయి సత్తయ్య,ఇదే గ్రామానికి చెందిన ఇందిరమ్మ లబ్ధిదారు కొండ లింగన్న నుండి ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు గాను 10,000 రూపాయలు డిమాండ్ చేసినట్లు రుజువు కావడంతో ఇందిరమ్మ కమిటీ సభ్యుడు పాల్వాయి సత్తయ్య పై మద్దిరాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడమే కాకుండా, ఇందిరమ్మ కమిటీ నుండి తక్షణమే తొలగించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. మద్దిరాల మండలం, పోలుమల్ల గ్రామానికి చెందిన ఇందిరమ్మ లబ్ధిదారు కొండా లింగన్న భార్య కొండా రమణ పేరుపై ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా, ఇందిరమ్మ కమిటీ సభ్యుడైన పాల్వాయి సత్తయ్య తనకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారని పేర్కొంటూ కొండా లింగన్న టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండికి ఫిర్యాదు చేశారని కలెక్టర్ తెలిపారు .ఈ విషయంపై ఈ నెల 16 న సూర్యాపేట జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి పోలుమల్ల గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సమక్షంలో పాల్వాయి సత్తయ్యను , అలాగే ఇందిరమ్మ గృహ లబ్ధిదారు కొండ లింగన్న, భార్య కొండా రమణ సమక్షంలో విచారించడం జరిగిందని అన్నారు, ఈ విచారణలో ఇందిరమ్మ కమిటీ సభ్యుడైన పాల్వాయి సత్తయ్య కొండా లింగన్న నుండి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం పదివేల రూపాయలు డబ్బు డిమాండ్ చేశారని నిర్ధారణ అయినట్లు కలెక్టర్ తెలిపారు. కొండా లింగన్న దంపతులు ఇందిరమ్మ ఇల్లు పొందేందుకు పూర్తి అర్హత ఉన్నప్పటికీ డబ్బులు ఇవ్వని కారణంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా నుండి పేరు తొలగించినట్లు నిర్ధారణ కావడంతో పాల్వాయి సత్తయ్య పై మద్దిరాల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడమే కాకుండా తక్షణమే, ఇందిరమ్మ కమిటీ నుండి సత్తయ్యను తొలగించినట్లు కలెక్టర్ వెల్లడించారు.

## శతాబ్ది ఉత్సవాలకు సిద్ధం కావాలి

టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్



ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని జిల్లా ఆర్ఎస్ఎస్ ప్రతినిధి మోహన్ రెడ్డి సూచించారు. శుక్రవారం బిక్కనూర్ మండలం బస్వాపూర్ గ్రామంలో పేర్లు నమోదు కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు స్వయం సైనికులై హిందూ ఐక్యతను చాటాలని తెలిపారు. బిక్కనూర్ స్వయం సేవకులుస్వదేశీ భావాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు సూచించారు.

## హనుమాజీపేట్ పీహెచ్సీ ఆవరణలో ప్రత్యేకంగా వైద్య శిబిరం...

టైమ్స్ ఆఫ్ వార్త– బాన్సువాడ:



స్వస్థ నారి సశక్తి పరివార అభియాన్ కార్యక్రమంలోభాగంగా శుక్రవారం నాడు హనుమాజీపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మన్నె సాయిలు ఆరోగ్య కేంద్రంలో స్త్రీలకు షుగరు, బిపి, థైరాయిడ్, జ్వరము, జనరల్ సంబంధించిన రోగులకు వైద్యం అందించారు. దానికి కావలసిన రక్త పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పాప,ఫార్మసిటి ఆకుల లక్ష్మణ్, ల్యాబ్ టెక్నీషియన్ పండరి, ఆరోగ్య కార్యకర్తలు, పాల్గొన్నారు.

## బాన్సువాడలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ...

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ విద్య జ్ఞాన సరస్వతి దేవి ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త పోచారం ప్రేమలు– శంబురెడ్డి కరకములచే శుక్రవారం సాయంత్రం శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. నవరాత్రుల్లో అమ్మవారికి ఉండవలసిన చీర, అవతార లు, నైవేద్యం, పూజా విధానము తోపాటు ఇతరత్రా సమాచారం అందులో ఉంటుంది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కాశీ సంతోష్ శర్మ, సరస్వతి దీక్ష గురు స్వామి డాక్టర్ కొత్వాల్ తుకారం, బొట్టు నారాయణరెడ్డి, గండిపేట్ శ్రీనివాస్ తో పాటు శారద సేవాసమితి మహిళా ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి బోధనాభ్యసన సామాగ్రిమేళా.....

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

కామారెడ్డి లోని శ్రీ శిశుమందిర్ సరస్వతి పాఠశాలలో జిల్లా స్థాయి బోధనాభ్యసన సామాగ్రి మేళా జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈతెలుగు, ఆంగ్లం, గణితం, ఈవీఎస్లకుసంబంధించిన అంశాలను ప్రదర్శించడాని కి టిఎల్ఎం మేళాకు అన్నివ ండలాలకుచెందినఉపాధ్యాయులుహజరయ్యారు. వివిధఉపాధ్యాయసంఘాల నాయకులతోపాటు ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యల సంతోష్, బి సి టి యు అధ్యక్షులు శ్రీనివాస్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకులు బాబన్న, తదితరులు, పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

# ఆర్థిక సంక్షోభంతోనే లాభాల ప్రకటన ఆలస్యం..?

- ఆరు నెలలు కావస్తున్న వెల్లడించని లాభాలు
- లాభాలు ప్రకటించకుండానే కోలిండియా పిఎల్ఆర్ సమావేశంలో పాల్గొననున్న సింగరేణి
- లాభాల వాటాకై గంపెడాశతో కార్మికుల ఎదురుచూపులు
- లాభాలను ప్రకటింప చేయలేని ఎన్నికలు ఎందుకు



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**
రాష్ట్రంలోని సుమారు ఆరు జిల్లాలలో విస్తరించి వేల కోట్ల రూపాయల టర్నోవర్ తో తెలంగాణ కొంగుబంగారంగా విరాజిల్లుతున్న సింగరేణి సంస్థలో పెరిగిన రాజకీయ జోక్యంతో తీవ్రమైన ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతుందని, అందుకనే 2004 - 25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించడం ఆలస్యమవుతుందని సింగరేణి వ్యాప్తంగా మెజార్టీ కార్మిక వర్గం అభిప్రాయపడుతుంది. సింగరేణికి వచ్చిన లాభాలు ప్రకటించిన తర్వాత లాభాల వాటా చెల్లింపునకై కార్మికులు, కార్మిక సంఘాల నుండి పెరిగే అవకాశం ఉండటంతో సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వాలు రావాల్సిన బకాయిలు రాకపోవడం మూలంగా లాభాల వాట చెల్లించలేని పరిస్థితిలో ఉద్దేశపూర్వకంగానే లాభాలు ప్రకటించకుండా సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ప్రతిపక్ష కార్మిక సంఘాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. సింగరేణిలో ఎన్నికలకు ముందు సింగరేణిలో ప్రతిపక్ష సంఘాలుగా ఉన్న సంఘాలు జూన్, జూలై మాసంలోనే లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేసినప్పటికీ ఎన్నికల్లో గెలిచిన అనంతరం కేవలం మూడు, నాలుగు నెలలుగా చెల్లించాలని కోరుతూ కేవలం ప్రకటనలకే పరిమితమయ్యారని కార్మిక వర్గం ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. ఇటీవల జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో లాభాల వాటాపై స్పష్టత వస్తుందని కార్మికులు భావించినప్పటికీ గుర్తింపు కార్మిక సంఘం ఆ సమావేశాన్ని బహిష్కరించడటంతో కార్మికుల ఆశలు అడియాశలు అయ్యాయి. ఆర్థిక సంక్షోభం మూలంగానే యాజమాన్యానికి కొంత సమయం కల్పించాలనే యాజమాన్యానికి అనుకూలంగా గుర్తింపు సంఘం ఏఐటీయూసీ స్ట్రక్చరల్ సమావేశాన్ని బహిష్కరించిందనే ఆరోపణలు సైతం సర్వత్రా వ్యక్త అవుతున్నాయి. ఈ నేపథ్యంలో లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి వ్యాప్తంగా గుర్తింపు కార్మిక సంఘంతో పాటు సిఐటియు, బిఎమ్ఎస్, హెచ్ఎంఎస్ తదితర కార్మిక సంఘాలు ఆందోళన బాట పట్టి, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలో గల వేలాదిమంది కార్మికులు లాభాల వాటాకై ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నారు. కాగా సెప్టెంబర్ 22న న్యూఢిల్లీలో కార్మికులకు దేశ వ్యాప్త బొగ్గు గని కార్మికులకు పర్ఫామెన్స్ లింక్డ్ రివార్డ్ (పిఎల్ఆర్) చెల్లింపు కొరకు జరిగే సమావేశంలో సింగరేణి యాజమాన్యం లాభాలు తెలియకుండానే పాల్గొంటుందా..?, లాభాలు తెలిస్తే ఆ లాభాలను ప్రకటించడంలో సింగరేణి యాజమాన్యాన్ని ఆపేది ఎవరనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

### ప్రతిపక్షాల పోరాటాలతో పోరు బాట పట్టిన గుర్తింపు సంఘం ఏఐటియుసి

కార్మిక సమస్యలపై నిరంతరం పోరాడుతామని పోరాడే సంఘం తమదని ఎన్నికల్లో ప్రచారం నిర్వహించిన సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)సింగరేణి లాభాల ప్రకటనపై కార్మికులకు లాభాల వాటా చెల్లింపు పై పోరుబాట పట్టకపోవడం కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. లాభాలు ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గత కొద్ది రోజులుగా సింగరేణిలో ప్రతిపక్ష కార్మిక సంఘాలు వరుసగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుండగా, గత 3,4 నెలలుగా లాభాలు వెల్లడించామని డిమాండ్ చేయకుండానే కార్మికులకు లాభాల వాటా చెల్లించాలంటూ ప్రకటనలు ఇస్తూ, నేడు యాజమాన్యం విధానాలను వ్యతిరేకించి స్ట్రక్చరల్ సమావేశాన్ని బహిష్కరించి, పోరుబాట పట్టింది. ఈ మేరకు నేడు ఏరియా జీఎం కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించి, ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం గెలిచిన ఏఐటియుసి తన పోరుబాట వదిలి యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తుందనే ఆరోపణలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. ఏఐటీయూసీ మాతృ పార్టీ అయినా సిపిఐ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపి, రెండు పార్టీలు గత శాసనసభ ఎన్నికల్లో కలిసి పోటీ చేయగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆయన యూనియన్ కు గౌరవ అధ్యక్షునిగా సైతం కొనసాగుతున్నారు. అయినప్పటికీ సింగరేణికి వచ్చిన లాభాలు ప్రకటింపచేయడంలో తోపాటు లాభాల వాట చెల్లింపులో ఏఐటీయూసీ విఫలమైందని చెప్పుకోవచ్చును. ఎన్నికల సమయంలో మా హయాంలో గతంలో జూన్, జూలై మాసంలోనే లాభాల వాటా ఇప్పించామని చెప్పుకునే సంఘం ప్రస్తుతం ఎందుకు ఆ విధంగా చేయలేక పోయిందని, ఇది గుర్తింపు సంఘంగా ఏఐటియుసి వైఫల్య మని పలువురు కార్మికులు అభిప్రాయపడుతున్నారు. కార్మికుల పెండిం గ్ డిమాండ్ల పరిష్కారానికి ఏఐటియుసి కార్మిక వర్గంలో చైతన్యం రగిలించి, పోరుబాట పడుతుందా, లేదా యాజమాన్యానికి అనుకూ లంగా వ్యవహరిస్తూ, కాలయాపన చేస్తుందా అని వేచి చూడాలి.

### రాజకీయ జోక్యాన్ని నిలువరించలేకపోయినా సర్కారు సంఘం ఐఎన్టియుసి

గత శాసనసభ, సింగరేణి ఎన్నికల్లో సింగరేణిలో రాజకీయ జోక్యాన్ని నిలువరిస్తామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మితిమీరిన రాజకీయ జోక్యంతో సింగరేణి దివాలా తీసిందని ప్రచారం నిర్వహించి, సింగరేణి వ్యాప్తంగా ఒక్క శాసనసభ స్థానం తప్ప మిగిలిన అన్ని శాసనసభ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా, కోల్ బెల్ట్ వ్యాప్తంగా ముగ్గురు మంత్రులు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నప్పటికీ సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ అనుబంధ సంఘమైన సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టీయూసీ)లు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నాయనే ఆరోపణలు సైతం సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. మార్పు పేరుతో ఎన్నికల్లో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ సింగరేణిలో ఏమాత్రం మార్పు తీసుకురాకపోగా, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ విధంగా చేశారో అదే ఆచారాన్ని కొనసాగిస్తుందని పలువురు బహిరంగానే విమర్శిస్తున్నారు. ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ సింగరేణికి వచ్చిన లాభాల ప్రకటనలో ఎందుకు మౌనముద్ర వహిస్తున్నారని ప్రశ్నలు కార్మిక వర్గం నుండి ఉత్పన్నమవుతున్నాయి. ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో సమావేశమైన యూనియన్ నేతలు లాభాల ప్రకటన, లాభాల వాటా ప్రకటింపచేయకపోవడం పై కార్మిక వర్గం గుర్రుగా ఉంది. ఏఐటియుసి, ఐఎన్టియుసి ల ఆధిపత్య పోరులో లాభాల వాటా ప్రకటన అనంతరం తమ ప్రయత్నం వల్లనే లాభాలు చెల్లించడం జరిగిందని ఎవరికి వారే గొప్పలు చెప్పుకోవడం జరుగుతుందని కార్మిక వర్గం కార్మిక సంఘాల తీరును దుయ్యబడుతున్నాయి.

### లాభాలు సైతం ప్రకటింప చేయలేని ఎన్నికలు ఎందుకు

ఎన్నికలు లేని కోల్ ఇండియాలో గత ఆర్థిక సంవత్సరం వచ్చిన లాభాలను ప్రకటించి దేశవ్యాప్త బొగ్గు గని కార్మికులకు(కోలిండియా) దసరా పండుగ ముందు, సింగరేణిలో దీపావళి పండుగ ముందు చెల్లించే పర్ఫామెన్స్ లింక్డ్ రివార్డ్ (పిఎల్ఆర్) దీపావళి బోనస్ పై సెప్టెంబర్ 22న ఢిల్లీలో కోలిండియా యాజమాన్యం సమావేశం నిర్వహిస్తుండగా ఎన్నికలు జరిగిన సింగరేణిలో మాత్రం నేటికీ సింగరేణికి వచ్చిన లాభాలను ప్రకటించకపోవడం శోచనీయం. సింగరేణి యాజమాన్యం సైతం ఈ పిఎల్ఆర్ సమావేశంలో లాభాలు తెలుపకుండానే సమావేశంలో పాల్గొంటుండగా, సమావేశంలోనైన లాభాలు వెల్లడించాలి కదా అనే అనుమానాన్ని కార్మికులు వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ఆడిట్ పూర్తయి, ఉద్దేశపూర్వకంగానే యాజమాన్యం లాభాలను ప్రకటించకుండా ప్రయత్నిస్తుందా, అలా యజమాన్యాన్ని ప్రేరేపించింది ఎవరనే ప్రశ్నలు కార్మిక వర్గం నుంచి బలంగా వినిపిస్తున్నాయి. ఎన్నికలు లేని సంస్థలో లాభాలు ప్రకటిస్తే, ఎన్నికలు ఉన్న సంస్థ లాభాలు ప్రకటించినప్పుడు ఎందుకు ఎన్నికలు నిర్వహించడం అని పలు ప్రతిపక్ష కార్మిక సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. యాజమాన్యం లాభాల ప్రకటన, లాభాల వాటా చెల్లింపు మరింత ఆలస్యం చేస్తే సింగరేణి పరిశ్రమలో పారిశ్రామిక అశాంతి నెలకొనే అవకాశం కలదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం దిద్దుబాటు చర్యలు చేపట్టి, వెంటనే సింగరేణికి 2024- 25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలు ప్రకటించి, కార్మికులకు లాభాల వాటాను వెంటనే చెల్లించాలని కార్మిక వర్గం ఆకాంక్షిస్తున్నారు.

## బిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు మానసిక వైద్య శిబిరం



**టైమ్స్ ఆఫ్ వార్త -భిక్కనూర్**
బిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు వైద్య శిబిరం నిర్వహించారు.,స్వస్తి నారీ స్వస్తిక్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సైకాలజిస్ట్ డాక్టర్ రమణ, 51మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ రకాల వారిని చూసి తగు మందులను ఇచ్చారు. కోఆర్డినేటర్ రాహుల్, ఈక్యాంపులో పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయుష్మ, నుఆరోగ్యం ఉపకేంద్రం కాచాపూర్, ఈసన్నపల్లి, రామేశ్వర్ పల్లి గ్రామాల్లో డాక్టర్, హేమిమా ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం ఈరోజు కాచాపూర్ ఎంఎల్ హెచ్ పి, పూజ, శ్యామల, ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు ఈసన్నపల్లి లో ఎం ఎల్ హెచ్ పి, ప్రశాంత్, ఏఎన్ఎం ఏఎన్ఎం ,యశోద మరియు డాక్టర్, అమిత, మాధవి, ఏఎన్ఎం, మంజుల, శ్యామల, యాదమ్మ, హేమలత, ఎల్ టి, వనశ్రీ, ఫార్మాసిస్ట్, స్వామి, సూపర్వైజర్ రాజమణి, సువర్ణ ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు

## ఎస్ఆర్ఎన్కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్షేమ పథకాలపై వర్క్‌షాప్

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ ఎస్ఆర్ఎన్కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మేరా యువ భారత్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ ప్రధాన సంక్షేమ పథకాలపై వర్క్‌షాప్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఇందూర్ గంగాధర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజల ఆర్థికాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టాయని, విద్యార్థులు వాటిని పూర్తిగా అవగాహన చేసుకొని గ్రామీణ ప్రజలకు తెలియజేయాలని సూచించారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టినా, అవగాహన లేకపోవడం వల్ల చాలా పథకాలు ఉపయోగం లేకుండా మిగిలిపోతున్నాయి అన్నారు. జిల్లా ఇండస్ట్రీస్ విభాగం నుంచి వినోద్‌కుమార్, రచన (డీఆర్పీలు) మాట్లాడుతూ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ద్వారా 50 వేల నుంచి 2 కోట్ల వరకు లోన్లు, 35% సబ్సిడీలిలి లభిస్తుందని వివరించారు.కెనరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ సచిన్ మాట్లాడుతూ బ్యాంకు లోన్లు పొందాలంటే సిబిల్ స్కోరు బాగుండాలని, ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేసుకొని వస్తే ప్రతి బ్యాంకు సహకరిస్తుందని చెప్పారు. ఎంపీడీవో ఆనంద్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్, జల శక్తి అభియాన్, స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాల ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతల ఏర్పాటుపై దృష్టి పెట్టామని తెలిపారు.కళాశాల అధ్యాపకుడు డా. భగవాన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల లాభనష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూసీ కోఆర్డినేటర్ లిలిబున్ని వినయ్‌కుమార్, ఎన్సీసీ కోఆర్డినేటర్ కృష్ణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు శ్రీనివాస్, రాజేష్, అధ్యాపకులు చిరంజీవి, అంబయ్య, శంకర్రావు, విఠల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలైన కల్యాణి నగర్ కాలనీ ముంపుకు బాధ్యులు ఎమ్మెల్యే, కార్పొరేటర్

### ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్‌పల్లి**
ఇటీవల కురిసిన భారీ వర్షాల ప్రభావంతో బాలానగర్ డివిజన్‌లోని లోతట్టు ప్రాంతం కల్యాణి నగర్ కాలనీ ముంపుకు గురైంది. సమస్యపై వెంటనే స్పందించిన ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంఛార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్‌తో మాట్లాడి, మాజీ వైస్ ఛైర్మన్ లక్ష్మయ్య సహకారంతో హైడ్రా టీంను రంగంలోకి దింపి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేశారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ 'కల్యాణి నగర్ కాలనీ ముంపుకు స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ బాధ్యులు. ఈ సమస్య ఎప్పటినుంచో కొనసాగుతోంది. కానీ శాశ్వత పరిష్కారం కోసం ఎలాంటి ప్రయత్నం జరగలేదు. కాలనీ ప్రజలతో 'ఓట్ల రాజకీయం' మాత్రమే చేశారని విమర్శించారు. అలాగే, కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మా నియోజకవర్గ ఇంఛార్జి బండి రమేష్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం వరద నీటిని హైడ్రా టీం, మోటార్ సహాయంతో తోడించి తాత్కాలిక ఉపశమనం కల్పించారు. ఈ కార్యక్రమంలో కల్యాణి నగర్ ప్రెసిడెంట్ వసంత్‌రావు, మాజీ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ నాగరాజులిలి, మేడ్చల్ జిల్లా ఫిషర్మన్ కమిటీ వైస్ ఛైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, కాలకుంట్ల స్వాతి, త్రిలోచన్, శ్రీనివాస్ గౌడ్, మైనారిటీ నాయకులు ముక్తార్ అహ్మద్, ఖాదర్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని ఎస్ఐగా వీరేందర్ బాధ్యతలు స్వీకరణ

**టైమ్స్ ఆఫ్ వార్త -చింతకాని**
చింతకాని పోలీస్ స్టేషన్ సబ్ఇన్స్పెక్టర్‌గా వీరేందర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్ఐ వీరేందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చింతకాని మండల ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జొన్నలగడ్డ మల్లీశ్వరి, కార్యదర్శి వెన్నబోయిన సురేందర్, సలహాదారు గండరాపు రామారావు, ఖజాంచీ గొర్రెముచు కరుణాకర్, సభ్యులు శెట్టి సురేష్, జొన్నలగడ్డ సందీప్‌రెడ్డి, గంటల తిరుమలచారి, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## అనుమతి లేని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థి సంఘాల వినతి...



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ డివిజన్ కేంద్రం లోని సబ్ కలెక్టర్ కి పిట్లం పట్టణ కేంద్రంలోని కార్పొరేట్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ అనుమతి లేకుండా నడుస్తున్నా స్కూల్ పై చర్యలు తీసుకోవాలని శుక్రవారం నాడు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పేరుతో తల్లిదండ్రులు, విద్యా శాఖ అధికారులను మోసం చేస్తోందని ఆరోపిస్తూ విద్యార్థి సంఘాలు నేడు సబ్ కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించాయి. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం (ఏఐపిఎస్యు), డి ఎస్ ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సబ్ కలెక్టర్ విద్యార్థి సంఘాల ప్రతినిధుల వినతిని స్వీకరించి సానుకూలంగా స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఐపీఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు బొడ. అనిల్, డి ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ జీవన్ , డి ఎస్ ఎఫ్ ఐ నాయకులు నందు, ఏఐపీఎస్సీ రాష్ట్ర సహాయ కార్యదర్శి గోపాల్ సింగ్ ఠాగూర్, బాన్సువాడ డివిజన్ కార్యదర్శి ఎం. వినోద్, శివ తదితరులు, పాల్గొన్నారు.

## కాశీలో సహస్ర చండీయాగం కోటి దీపోత్సవానికి కవితకు ఆహ్వానం

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
కార్తీకమాసం సందర్భంగా కాశీలో విశిష్ట ఆధ్యాత్మిక వేడుకలు జరగనున్నాయి. పరమహంస పరివ్రాజకాచార్య సుదర్శన ఆశ్రమ దండి స్వామి ఆధ్వర్యంలో 1800 మంది ట్రస్ట్ సేవా సభ్యులతో కలిసి సహస్ర చండీయాగం, రుద్రయాగం, కోటి దీపోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ యాగానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆహ్వానించేందుకు దండి స్వామి స్వయంగా హైదరాబాద్‌లోని ఆమె నివాసానికి వెళ్లి ఆహ్వాన పత్రికను అందజేశారు. నవంబర్ 11 నుంచి 15 వరకు జరిగే ఈ మహోత్సవాల్లో గంగాపూజ, యాగశాల అగ్ని ప్రతిష్ఠ, చండీ సప్తశతి పారాయణం, రుద్రహోమం, తులసి వివాహం, లక్షవత్తుల దీపోత్సవం, కోటి దీపోత్సవం ప్రత్యేకంగా నిర్వహించనున్నారు. పీఠాధిపతుల సమక్షంలో భక్తులు కాశీ విశ్వనాథుడు, విశాలాక్షి, అన్నపూర్ణ, కాలభైరవ స్వామి దర్శనాలు చేసుకునే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానస, కొట్టూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
20-09-2025


## కావాలనే నా దుష్ప్రచారం : రాజగోపాల్‌రెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబర్19( ది టైమ్స్ ఆఫ్ తెలంగాణ) :** కొందరు కావాలనే పని కట్టుకుని నాపై దుష్ప్రచారం చేస్తున్నారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఇలాం టి ప్రచారాలను ఎవరూ నమ్మొద్దని, ఒకవేళ ఏ నిర్ణ యమైనా తీసుకుంటే వెంటనే చెప్పే ధైర్యం తనకు ఉందని చెప్పారు. తాను ఎలాంటి రాజకీయ నిర్ణ యం తీసుకోవడం లేదని, కొం దరు కావాలనే తన ప్రతిష్టను దెబ్బతీయడానికి దుష్ప్రచారం చేస్తు న్నారని చెప్పారు. ఒక సా మాజిక కార్యక్రమంలో పాల్గొన డానికి ఏపీలోని గుంటూరు వెళ్లిన ఆయన, శుక్రవారం ఉద యం విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తాను ఇక్కడికి బయలు దేరినప్పటి నుంచి రాజకీయంగా తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నేను నిన్ననే మీడియా ముందు క్లారిటీ ఇచ్చాను. కొంతమంది కావాలని నా ప్రతిష్టను దెబ్బతీయడానికి దుష్ప్ర చారం చేస్తున్నారు. వాటిని ఎవరూ నమ్మొద్దు. తాను ఎలాంటి రాజకీయ నిర్ణ యం తీసుకోవడం లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదలకు అండగా ఉండే కార్యక్రమాలు చేపడుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి ఉ ండాలని, ఇరు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండి అభి వృద్ధి పథంలో దూసుకుపోవాలని అమ్మవారిని ప్రార్థించానని చెప్పారు.

## వేధింపులు తట్టుకోలేక భర్తపై భార్య దాడి

### చికిత్స పొందుతూ మృతి

**హైదరాబాద్,సెప్టెంబర్19( ది టైమ్స్ ఆఫ్ తెలంగాణ) :** క్షణికావేశంతో భార్యభర్తల మధ్య జరిగిన గొడవలతో దాడులు చేసుకోవడంతో ప్రాణాలు వదులుతున్నారు. ఈనేప థ్యంలో నగరంలోని కోకాపేట్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. భర్తపై భార్య కూర గాయల కత్తితో దాడి చేసి చంపేసింది. బతకుతెరువు కోసం కోసం దంపతులు కృష్ణ జ్యోతి బోరా, భరత్ బోరా అస్సాం నుంచి హైదరాబాద్‌కు వచ్చారు. కొకాపేట్‌లో కార్మికులుగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే కొంతకాలంగా భార్య కృష్ణ జ్యోతిని భర్త వేధింపులకు గురిచేస్తూ ఉన్నాడు. ఇదే క్రమంలో గత అర్ధరాత్రి కూడా చిన్న విషయానికి భార్యాభర్తలు వాగ్వాదానికి దిగారు. చివరకు భర్త వేధింపులు తాళలేక విచక్షణ కోల్పోయిన భార్య.. అతడిపై కత్తితో దాడి చేసింది. దీంతో అతడు అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. భరత్ కేకలు విన్న స్థానికులు లోపలికి వచ్చి చూడగా భర్త రక్తపుమడుగులో పడి ఉన్నాడు. వెంటనే భరత్‌ను హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా... చికిత్స పొందుతూ మృతిచెందాడు. విషయం తెలిసిన వెంటనే నార్సింగ్ పోలీసులు అక్కడకు చేరుకుని నిందితురాలిని అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రజాస్వామ్యంలో ట్రంప్ లాంటి పాలన పనికిరాదు

- ప్రజలకు సేవ చేయడంలో విల్ పవర్ అవసరం : సీఎం రేవంత్

**హైదరాబాద్,సెప్టెంబర్19( ది టైమ్స్ ఆఫ్ తెలంగాణ) :** ప్రజాస్వామ్యంలో ఇష్టంవచ్చినట్టు పరిపాలన చేస్తానంటే ఎక్కువరోజులు మనుగడ సాగించలేరని సీఎం రేవ ంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇదే రీతిలో పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఆయన లాగే గత సీఎం పరిపాలన సాగింపు ఇప్పుడు.. అధి కారం కోల్పోయారని ఎద్దేవా చేశారు. పరిపాలన చేయా లంటే పొలిటికల్ విల్ చాలా అవస రమన్నారు. తెలంగాణలో సైతం ఒక ట్రంప్ ఉండే వారని ఆయన వ్యం గ్యంగా అన్నారు. ఆ తెలంగాణ ట్రంప్‌ను ప్రజలు పక్కన పడేశారంటూ ఎద్దేవా చేశారు. ఢిల్లీ పర్యట నలో భాగంగా శుక్రవారం పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆప్ ఇండియా సద స్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రంప్ లాంటి వ్యక్తుల ఆటలు చాలా రోజులు కొనసాగవని జోస్యం చెప్పారు. రాత్రి కలలో అనుకున్నది ట్రంప్ పగలు అమలు చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. డొనాల్డ్ ట్రంప్ ఒక రోజు ప్రధాని మోదీని.. తన మిత్రుడని పేర్కొంటారన్నారు. ఆ వెంటనే భారత్‌పై 50 శాతం టారిఫ్‌లు విధిస్తారంటూ ట్రంప్ వ్యవహార శైలిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ ఎండగట్టారు. భారతీయులకు వీసాలు ఇవ్వకపోతే అమెరికాకే నష్టమని పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

-మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని బిక్కనూర్ మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ సచివాలయ కార్యదర్శుల తో సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా జరగాలని సూచించారు. లబ్ధిదారులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు

# ప్రాజెక్టులపై కాంగ్రెస్‌కు కనీస జ్ఞానం లేదు : హరీశ్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబర్-19(ది టైమ్స్ ఆఫ్ తెలంగాణ) :** కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరిమీద ఒకరు తూటాలు పేల్చుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మరోసారి కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు సంబంధించి ఎక్స్ వేదికగా స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై సెటైరికల్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రాజెక్టులపై కనీస జ్ఞానం లేదని విమర్శించారు. మేడిగడ్డ టు మల్లన్న సాగర్ – మొత్తం ప్రాజెక్ట్ ఖర్చు రూ. 84,000 కోట్లు అయితే.. జస్ట్ తమ్మిడి హెట్టి టు ఎల్లంపల్లి కి రూ. 35,000 వేల కోట్లట! కాళేశ్వరం పథకంతో 37 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు ఇవ్వాలనేది లక్ష్యం అయితే, ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుతో కేవలం 4.47 లక్షల ఎకరాలకే సాగు నీరట! కాళేశ్వరంలో నీటి వినియోగం 240 అయితే, ప్రాణహిత చేవెళ్లలో 80 మాత్రమేనట కాళేశ్వరం ప్రాజెక్టుతో పోల్చితే మూడో వంతు ఖర్చు చేస్తూ, పదో వంతు ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వరట! 35 వేల కోట్లు ఖర్చు చేసి, కేవలం 4.47 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలనే ఆలోచన అద్భుతం. అమోఘం. కాంగ్రెస్ ప్రభుత్వ ఇంజనీరింగ్ నైపుణ్యానికి ఇది మరో నిదర్శనం. ఇది కదా అసలైన మార్పంటే?' అంటూ మాజీ హరీష్‌రావు ట్వీట్ చేశారు.



### పండుగలకు వస్తే ప్రజలకు పాపమైంది: హరీశ్‌రావు

పండుగలు వస్తే ప్రజలకు పాపమైంది అన్నట్టుగా ప్రజల నుంచి భారీగా దండుకునేందుకు ప్రజలు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని హరీశ్‌రావు మండిపడ్డారు. దీనిలోభాగంగా దసరాకు ప్రత్యేక బస్సుల పేరుతో అదనంగా 50శాతంఅధికంగా ఛార్జీలు వసూలు చేస్తామని టీజీఎస్ ఆర్టీసీ ప్రకటించడంపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పండుగలు వస్తే చాలు ఆర్టీసీ బస్సు ఛార్జీలు అడ్డగోలుగా పెంచి ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవుతుండటం సిగ్గుచేటు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పల్లె వెలుగు సహా అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో టికెట్ ధరలు విపరీతంగా పెంచి బతుకమ్మ, దసరా పండుగ సమయంలో సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల నుంచి ముక్కు పిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గం అని నిప్పులు చెరిగారు. అదనపు సర్వీసుల పేరిట 50శాతం అదనపు ఛార్జీల దోపిడీ.. ప్రయాణికులకు పెను భారంగా మారు తున్నది. పండుగ సంబురం లేకుండా చేస్తున్నది అని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచకుండా, రెగ్యులర్‌గా నడిచే బస్సులకే పండుగ స్పెషల్ బోర్డులు తగిలించి చేస్తున్న ఈ దోపిడీ ముమ్మాటికీ ప్రజాపీడనే అవుతుంది. తెలంగాణ ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమేనా ప్రజా పాలన, ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి? అని హరీశ్‌రావు నిలదీశారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

- 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ప్రజలు తరుముతారు :కేటీఆర్

**హైదరాబాద్, సెప్టెంబర్-19(ది టైమ్స్ ఆఫ్ తెలంగాణ) :** వచ్చే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 420 హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ జైత్రయాత్రతో ప్రజలు సురుకు పెట్టాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. పొరపాటున మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే సంక్షేమ పథకాలు అమలు కావని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రేపటి తెలంగాణ భవిష్యత్తును జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక డిసైడ్ చేస్తుందన్నారు కేటీఆర్. అరచేతిలో వైకుంఠం చూపించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్‌లో గులాబీ జైత్రయాత్రతోనే సురుకుపెట్టాలన్నారు. పొరపాటున కాంగ్రెస్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన అవసరం తమకు లేదని ఆ పార్టీ నాయకులు భావిస్తారని చెప్పారు. కారు కావాలో కాంగ్రెస్, బీజేపీ బేకార్ గాల్లు కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. తెలంగాణ రక్షగా, గొంతుగా ఉన్న కేసీఆర్‌ను లేకుండా చేయాలన్నదే బిజెపి, కాంగ్రెస్ ఉమ్మడి లక్ష్యం అన్నారు. బీఆర్ఎస్ పార్టీని ఖతం చేస్తే కాంగ్రెస్‌ను ఈజీగా ఫుట్ బాల్ ఆడుకోవచ్చని బీజేపీ భావిస్తుందన్నారు. రేవంత్ ప్రభుత్వం చేసిన మోసంతో రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ సంతోషంగా లేదన్న కేటీఆర్, గీతక్క ,సీతక్క ,సురేఖ అక్క లు మాత్రమే సంతోషంగా ఉన్నారని ఎద్దేవా చేశారు.



కాంగ్రెస్ బిజెపిల జాయింట్ వెంచర్ రేవంత్ ప్రభుత్వం అని కేటీఆర్ విమర్శించారు. రాహుల్ గాంధీ ఓట్ చోర్ అంటున్న మోడీని, మోసగాడనే అదానీని రేవంత్ వెనుకేసుకొస్తున్నాడని చెప్పారు. రాహుల్ బేకార్ అన్న గుజరాత్ మోడల్ ను ప్రశంసించిన రేవంత్, వేటకుక్క అన్న సిబిఐని కేసీఆర్ మీదకే ప్రయోగించాడని తెలిపారు. దేశంలోని ముస్లింల మనోభావాలకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా రాజ్యసభలో బీఆర్ఎస్ ఓటు వేసిందన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణలను దేశంలో అందరి కంటే ముందు రేవంత్ ప్రభుత్వమే అమలు చేసిందని గుర్తుచేశారు. ఇలా ఎందుకు చేశారో చెప్పాలని ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ మంత్రులు, నేతలను ముస్లింలు నిలదీ యాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. చరిత్రలో తొలిసారి ముస్లిం మంత్రి లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని కేటీఆర్

## టికెట్ల ధరలపై ఆర్టీసీ యాజమాన్యం క్వారిటీ



**హైదరాబాద్,సెప్టెంబర్19( ది టైమ్స్ ఆఫ్ తెలంగాణ) :** పండుగల నేపథ్యంలో బస్సు టికెట్ చార్జీలను పెంచినట్లు జరుగుతున్న ప్రచారాన్ని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఖండించింది. టికెట్ చార్జీలు పెరిగాయనే ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేసింది. ప్రధాన పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 16 ప్రకారం తిరుగు ప్రయాణంలో ఖాళీగా వచ్చే సర్వీసులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరలను సంస్థ సవరిస్తుందని పేర్కొంది. స్పెషల్ బస్సుల్లో మాత్రమే సాధారణ చార్జీలో 50 శాతం వరకు సవరణ అమల్లో ఉంటుందని వివరించింది. టీజీఎస్ఆర్టీసీలో 2003 నుంచి ఈ పద్దతి ఆనవాయితీగా వస్తోందని, ఇప్పుడే స్పెషల్ బస్సుల్లో కొత్తగా చార్జీలను సవరణ చేస్తున్నట్లు కొందరు దుష్ప్రచారం చేయడం మానుకోవాలని హితవు పలికింది. ప్రధాన పండగలైన సంక్రాంతి, దసరా, రాఖీ పౌర్ణమి, వినాయక చవితి, ఉగాది, తదితర సమయాల్లో హైదరాబాద్ నుంచి ప్రయాణికులు ఎక్కువగా సొంతూళ్లకు వెళ్తుంటారు. ఈ సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నడుపుతుంది. రద్దీ మేరకు హైదరాబాద్ సిటీ బస్సులను కూడా జిల్లాలకు తిప్పుతుంది. తిరుగు ప్రయాణంలో ప్రయాణికుల రద్దీ ఉండకపోవడంతో ఖాళీగా ఆ బస్సులు వెళ్తుంటాయి. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగల సమయాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 50 శాతం వరకు టికెట్ ధరను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. ' అని టీజీఎస్ఆర్టీసీ తెలిపింది. టీజీఎస్ఆర్టీసీలో ప్రస్తుతం 10 వేల వరకు బస్సులు సేవలందిస్తున్నాయి. పండుగ సమయాల్లో రద్దీకి అనుగుణంగా ప్రతి రోజు సగటున 500 నుంచి 1000 వరకు స్పెషల్ బస్సులను మాత్రమే సంస్థ నడుపుతుంది. ఆ స్పెషల్ బస్సుల్లో మాత్రమే జీవో ప్రకారం చార్జీల సవరణ ఉంటుంది. మిగతా రెగ్యులర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదని టీజీఎస్ఆర్టీసీ స్పష్టం చేసింది. బతుకమ్మ, దసరా పండగల నేపథ్యంలో ఇప్పుడు కూడా స్పెషల్ బస్సులను సంస్థ నడుపుతోందని టీజీఎస్ఆర్టీసీ తెలిపింది. రద్దీ ఎక్కువగా ఉండే ఈ నెల 20తో పాటు 27 నుంచి 30 తేదీ వరకు వరకు, అలాగే అక్టోబర్ 1, 5, 6 వ తేదీల్లో నడిచే స్పెషల్ బస్సుల్లోనే చార్జీల సవరణను సంస్థ చేయనుందని పేర్కొంది. ఆయా రోజుల్లో తిరిగే రెగ్యూలర్ సర్వీసుల చార్జీల్లో ఎలాంటి మార్పు చేయలేదని స్పష్టం చేసింది. పండగల సమయాల్లో నడిచే అన్ని బస్సుల్లోనూ చార్జీలను సవరించారని కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేస్తున్నారని.. ఈ ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేస్తోంది.

# ఆల్మట్టి ఎత్తు పెంచితే నోట్లో మన్నే

### తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతినడం ఖాయం
### కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మాట్లాడని రేవంత్
### మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,సెప్టెంబర్19( ది టైమ్స్ ఆఫ్ తెలంగాణ) :** కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో జల్సాలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు మండిపడ్డారు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని మూడు రోజుల కిందట కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే దున్నపోతు మీద వాన పడ్డట్టుగా సిఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విరుచుకుపడ్డారు. కేవలం 100 టిఎంసీల కోసమే ఆల్మట్టి ఎత్తు పెంచడం లేదన్న కేటీఆర్, కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. అక్కడా కాంగ్రెస్సే, ఇక్కడా కాంగ్రెస్సే అయినా మాట్లాడే దమ్ము, తెలంగాణ రైతుల పొట్టగొడుతుంటే ఆపే ధైర్యం లేవా? అని రేవంత్ ను నిలదీశారు. ఈ కుట్రపై ముఖ్యమంత్రి రేవంత్ తో పాటు- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ పార్టీకి జాతీయ విధానం ఉండాలని, కర్ణాటక రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని, ఇక్కడి రైతులను బలిస్తారా? అని ప్రశ్నించారు. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రను వెంటనే అడ్డుకోకపోతే రైతులతో కలిసి మహోద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఎందుకు పనికిరాకుండా పోతుందని కేటీ-ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో 90 శాతం పనులు పూర్తైన పాలమూరు రంగారెడ్డి పథకం నిర్వీర్యం అవుతుంటే పాలమూరు బిడ్డగా చెప్పుకునే రేవంత్ చూస్తూ ఊరుకోవడం దారుణమన్నారు. ఇంతేకాదు కర్నాటక నుంచి కృష్ణా నీళ్లు రాకపోతే జూరాలే నిండదన్న కేటీ-ఆర్, రేవంత్ మొదలుపెట్టిన నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం కూడా పడావు పడుతుందన్నారు. ఆల్మట్టి ఎత్తు పెంపు ఖర్చుతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేసిన అవినీతి ఆరోపణలను కేటీ-ఆర్ తిప్పికొట్టారు. కేవలం ఐదు అడుగుల ఎత్తు పెంచేందుకు అవసరమైన భూసేకరణ కోసమే 70 వేల కోట్లు- ఖర్చు చేయడంతో పాటు- లక్షా 30 వేల ఎకరాలను భూమిని సేకరిస్తున్నామని కర్ణాటక ప్రభుత్వం చెపుతుందన్నారు. మరి 5 అడుగుల భూసేకరణకే అంత ఖర్చయితే, 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంపింగ్ స్టేషన్లు, 203 కిలోమీటర్ల టన్నెల్స్, 1700 కిలో మీటర్ల కాలువలు.. 40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు 93 వేల కోట్ల ఖర్చు చేయడంలో తప్పేం ఉందన్నారు.

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

**సూర్యాపేట, ఆగస్టు19 :** ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఆత్మహత్యాయత్యానికి పాల్పడిన సంఘటన సూర్యాపేట జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధుసూదన్ అనే వ్యక్తి సూర్యాపేట జిల్లా జనరల్ ఆస్పత్రిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా గత కొన్నేండ్ల పని చేస్తున్నాడు. అయితే వీరికి రేవంత్ సర్కార్ గత ఐదు నెలల నుంచి జీతాలు చెల్లించడం లేదు. కుటుంబాన్ని పోషించడం భారంగా మారింది. ఈ క్రమంలో ఆర్థిక ఇబ్బందులు తాళలేక మధుసూదన్ పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేశాడు. పరిస్థితి విషమించడంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తూ, గత 5 నెలలుగా జీతాలు లేవని భిక్షాటన చేస్తూ రోడ్డుపై నిరసన తెలిపారు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు. ఎన్నిసార్లు కలిసి సమస్యలు చెప్పినా తమ ఇబ్బందులు పట్టించుకోవడంలేదని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మంటకలిసిన మానవత్వం

### వృద్ధురాలి మృతదేహాన్ని అడవిలో వదిలేసిన 108 సిబ్బంది

**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్19 :** సమాజంలో రోజురోజుకూ మానవత్వం మంటకలిసిపోతుంది. ఈ కోవలోనే ఓ వృద్ధురాలి మృతదేహాన్ని నట్టఅడవిలో 108 సిబ్బంది వదిలేసిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటుచేసుకుంది. నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం ఈర్లపెంటకు చెందిన మండ్లి గురువమ్మ(29) అనే మహిళ గత పది రోజుల క్రితం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వెళ్లింది. పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి మహబూబ్ నగర్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. అక్కడ కూడా పరిస్థితి చేయి దాటిపోవడంతో తీవ్ర అనారోగ్యంతో గురువమ్మ గురువారం సాయంత్రం మరణించింది. కాగా మృతదేహాన్ని 108 అంబులెన్స్ లో తీసుకువచ్చిన సిబ్బంది ఫరహాబాద్ చౌరస్తా వద్ద అడవిలో సాయంత్రం 6 గంటలకు వదిలి వెళ్లారు. అక్కడి నుంచి తమ స్వగ్రామమైన ఈర్లపెంటకు మృతదేహాన్ని ఎలా తీసుకువెళ్లాలి అన్నది అర్థం కాక రాత్రి అంతా మృతదేహం వద్ద రోదిస్తూ ఉండిపోయారు. ప్రభుత్వ వాహనమే కదా మా పెంటలో వదిలి పెట్టాలని వైద్య సిబ్బందిని వేడుకున్న పట్టించుకోకుండా అడవిలో వదిలిపెట్టి వెళ్ళిపోయారని చెంచులు ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో మేము నిద్రలో ఉండగా మృతదేహాన్ని ఇలా అడవిలో వదిలి వెళ్ళడం ఏంటని చెంచులు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఐటీడీఏ అధికారులకు శుక్రవారం ఉదయం నుంచి ఎన్నిసార్లు ఫోన్ చేసినా సమాధానం లేకపోవడంతో ఆటోలో మృతదేహాన్ని ఈర్లపెంటకు తీసుకెళ్లామని చెంచులు పేర్కొన్నారు.

## హెూంగార్డులకు రైన్ కోట్స్ అందజేసిన జిల్లా ఎస్పీ...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

కామారెడ్డి ఎస్పీరాజేష్ చంద్ర శుక్రవారం పోలీసు కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. విధి నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ పాటించాలని సూచించారు. ఇటీవల వరదల సమయంలో సిబ్బంది చేసిన కృషిని ముఖ్యమంత్రి స్వయంగా అభినందించారని గుర్తు చేశారు. ఉత్తమ పని తీరుకు రివార్డులు, తప్పులకు శాఖాపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. హెూంగార్డులకు రైన్కోట్లు, ఉలెన్ జెర్సీలను ఎస్పీ అందజేశారు.

## మెడికల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించిన డ్రగ్స్ ఇన్స్పెక్టర్ శ్రీలత

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గంలోని వర్నిమెడ్స్మెడికల్లోమూడురోజుల క్రితం ఓఆర్ఎస్ ప్యాకెట్‌లో చెత్తచెదారం వచ్చింది. దీంతో బాధితులు జిల్లా మెడికల్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన జిల్లా డ్రగ్స్ శాఖ అధికారులు సదరు మెడికల్ షాప్ లోశుక్రవారంతనిఖీలుచేపట్టారు.డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీలత ఆధ్వర్యంలో మెడికల్ షాప్‌లో మందుల ఎక్స్‌పైరీ తేదీలను, అలాగే ఇతర పదార్థాలను తనిఖీ చేశారు. వినియోగదారులు కొనుగోలు చేసిన ఓఆర్ఎస్ ప్యాకెట్లను సైతం పరిశీలించారు. అనంతరం అధికారిణి శ్రీలత మాట్లాడుతూ బాధితుల ఫిర్యాదు మేరకు మెడికల్ షాప్‌ను పూర్తిగా తనిఖీ చేశామన్నారు.నివేదికనుఉన్నతాధికారులకు సమర్పిస్తామనిపేర్కొన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మెడికల్షాప్నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.తనిఖీల్లోనిజామాబాద్ రూరల్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066